



భక్తుల సమస్యలకు

బాబా పరిష్కారములు

మీ ప్రశ్నలు

బాబా జవాబులు



ఏదో అంకెను తలచుకుని ఆ సంఖ్యకు చెప్పబడిన పంక్తులను చదువుకోండి. మీరు అనుకొన్న సంఖ్యకు వ్రాసిన దానిని, దానికి ముందువెనుకల ఉన్నవానిని - కలుపుకొని, సమన్వయం చేసికొని ఆచరించండి. ఉదాహరణకు మీరు 11 నెంబరును తలుచుకుంటే దానికి ముందుగవున్న 10ని తరువాత నున్న 12ను కలుపుకొని మూడు సమాధానాలను సమన్వయం పరుచుకొని బాబా సందేశమును గ్రహించండి.

ధ్యానగతమైన సంజ్ఞా సమాధానాలు కావడంవలన రవ్వంత అన్వయించుకునే యత్నం చేయవలసి ఉంటుంది. అయితే శ్రీబాబా సూచించిన సలహాలను మాత్రం పాటించి తీరాలి శ్రీ సాయీ లీలాపరమైన ఈ సంఖ్యా పరిష్కారాల ద్వారా అనేకమంది లబ్ధిని పొందారు. మీరు కూడా శ్రీ సాయీ కృపకు పాత్రులయ్యెదరు గాక! సమాధానపడినవారు మీ చేరువలోని సాయి మందిరంలో శ్రద్ధా సాబూరీ రూపంగా 2 రూ.లు సమర్పించుకోవాలి, లేదా శ్రీ శిరిడీసాయి సంస్థానంవారికి శ్రద్ధాసాబూరీ రూపంలో 3రూ.లు దక్షణగా పంపవచ్చును.

ఇట్లు

శ్రీ శిరిడిసాయి సేవలో

సంధాత

శ్రీమదనంతకోటి బ్రహ్మాండనాయక రాజాధిరాజ యోగిరాజ
పరబ్రహ్మా! శ్రీ సాయినాథ మహారాజ్ శ్రీ సచ్చిదానంద
సద్గురు సాయినాథ మహారాజ్ కీ జై

ఓంసాయి　　శ్రీసాయి　　జయజయ సాయి

భక్తుల సమస్యలకు బాబా-పరిష్కారములు

(మీ ప్రశ్నలు-బాబా జవాబులు)

1. శ్రీరాముని ఆరాధించుట, రుద్రాభిషేకము ఆదిత్యహృదయ పారాయణ, సూర్యనమస్కారాదులు- నొసరించుట గోధుమలను దానము చేయుట వలన అశాంతి తొలగి-జయమగును.
2. తల్లిని గౌరవించవలెను. దుర్గాపూజ చేయవలెను మరియు బియ్యము దానమీయవలెను. ఇంతమెత్తని మనసు గలవాళ్ళు అలాంటి పనులెందుకు చేయాలి? క్రమక్రమముగా శాంతి కలుగును.
3. గురువును ధ్యానించి-భారమాయనపై నుంచి కృషిచేసినచో ఫలముండును, గురువులేడనీ బాధపడవలదు. నన్నే నీగురువుగా పరించి ధ్యానించుము వ్రాతపనులు కలుగును. నమక చమక పారాయణచే సర్వమునూ శుభమగును, శనగలు దానమీయుము.
4. ఎవరు చెప్పిననూ నీ ధోరణి మార్చుకొనవు నీ చుట్టానున్నవారిలోనే నీకుకీడు తలపెట్టుచున్న వారున్నారు. నీవు నమ్మినవారందరునూ నిన్ను ప్రేమించుట లేదు నిజానిజములు బయడపడుటకు శ్రీసాయిని శరణు కోరి స్మరణము చేయుచుండుము, మినుములు దానమీయుము, దుర్గారాధాన మేలుచేయును.
5. నీవు వ్యాపారముచేయుటకు సమర్థుడవే, సర్వమునూ శుభమగును కాని వాణిజ్యము చేయునపుడు- నీ పాండిత్యమును ప్రక్కన పెట్టవలెను. లేనిచో పాండిత్యముతోనే వ్యాపారము చేయవలెను. శ్రీసాయిబాబాను విశ్వసించి ఆరాధించుము. సర్వత్రా సుఖంకలుగును, విష్ణుపూజ పెసలు దానము చేయుట మంచిది.

6. లక్ష్మీదేవి నారాధించుము శ్రీసాయిని విశ్వసించుము అహమును విడుపుము బొబ్బరులు దానముచేయుము. స్త్రీలయందు జాగరూకుడవై యుండుము.
7. త్వరగా రుద్రాభిషేకమును,మృత్యుంజయజపమును చేయుము, శ్రీసాయిని ఆశ్రయించుము బాబాపేరున నువ్వులను,నల్లని వస్త్రమును దానమీయుము.
8. శ్రీసాయీ స్మరణమును-సూర్యనమస్కారములనుచేయుము. మేలు చేయును, మనశ్శాంతి లభించును దేనికినీ త్వరపడవలదు ఉలవలు దానమిచ్చి చూడుము.
9. శ్రీబాబాను శరణు వేడుము కందులను దానమీయుము. శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామిని షష్ఠీతిధినాడు కృత్తికా నక్షత్రముయున్న మంగళవారము నాడు-తొమ్మిది పర్యాయము లర్చించుము శత్రువులు తొలగిపోయెదరు జయమగును.
10. తొందరపడవలదు. దుఃఖములు క్రమముగా దూరమగును ఆపదలు తొలగును వ్యాధికుదురును.
11. ఫలాపేక్షారహితముగా పనిచేసినచో శ్రీసాయిబాబా సహాయముండును.
12. శ్రీసాయి దయగలదు, చింతింపవలదు ఇరువురు మిత్రుల తోడ్పాటు వలన పనులగును.
13. ప్రేమవలన లోపాలను అధిగమించవచ్చును. స్నేహితుల సహాయంతో సఫలత లభిస్తుంది. విజయం చేరువలోనే వుంది.
14. జాగరూకుడవై వుండకపోతే చేతికందినది జారిపోతుంది. ఎవరిది వారికిచ్చి వేయకపోతే కష్టములపాలవుతావు. శ్రీసాయిని స్మరింపుము.
15. వంశ పరంపరగానూ,నీకు నీవు స్వయముగానూ కూడా భాగ్యవంతులే శ్రీసాయిసేవయందుండుము కష్టములన్నింటిని ఆయనే ఒడ్డును తేర్చును.
16. నీకంటే అదృష్టవంతుడు మరొకడుండదు.
17. తప్పు చిన్నదే అయినా వెంటనే క్షమాపణ కోరడం సంస్కారము తద్వారా మనశ్శాంతి కలుగుతుంది శ్రీసాయికి టెంకాయను సమర్పించుము.
18. శ్రీసాయినాధుని స్మరించుట విడువకుము మనశ్శాంతి కలుగును సంఘములో గుర్తించబడెదవు.

19. శ్రీసాయీ ధ్యానమువలన-ఆనందం పొందుతావు.
20. దురభిమానములు వదులుము శ్రీసాయికి టెంకాయను సమర్పించుము, మనశ్శాంతి కలుగును.
21. ఎవరో నిన్ను పదేపదే తలచుకుంటున్నారు. శ్రీసాయికి కొబ్బరికాయలు సమర్పించుము బంధువులసాయము కలుగును.
22. పని పూర్తియగును మనశ్శాంతి లభించును.
23. శ్రీసాయిని ఆరాధించుము నీమార్గము మరింత అనుకూలమవు తుంది.
24. రాజ (ప్రభుత్వ)గౌరవముకలదు బంధు బలగము సహకరించును. శ్రీసాయిని ప్రార్థింపుము.
25. బంధాబలమున్నది ప్రయాణం చేయుము అనుకొనిన పనులు మార్పులు లేకుండా అనుకొనినట్లుగా చేయుము.
26. శ్రీసాయినాధుని దయవలన చిట్టచివరి సమయంలో చిరకాలమిత్రుని జోక్యంతో గెలుపునందెదవు.
27. శ్రీసాయిదయచే ఆరు సంవత్సరముల దుఃఖం నశిస్తుంది. రోగవిముక్తి కలుగుతుంది. శ్రీసాయీచరణముల చెంత చిలుమును-తంబాకును సమర్పించుము.
28. విచారమును వదిలిపెట్టి-భగవంతునిపై నమ్మకమునుంచి ఓర్పుతో నుండుము.
29. నీవు నిమిత్తమాత్రుడవేగాని సర్వమునూ దైవమే జరుపును కానుక లందును. సకలమునూ చక్కబడును.
30. నిష్కల్మషమైన మనసుతో-సర్వులనూ ప్రేమించినచో మీ పనులు వాటికవియే జరుగును.
31. ఈప్రపంచము నందెవ్వరునూ సర్వసంపన్నులు కారని గుర్తుంచుకొనుము శ్రీసాయినాధుని చరణము లాశ్రయించి సేవించినచో సర్వమునూ లభించును.
32. వాదోపదవాదములు వలదు. గురువునందు విశ్వాసముంచుము, అన్నియు చక్కబడును.
33. ఎటువంటి అసంభవ కార్యములైనను-సద్గురుని ఆశీస్సులచే సంభవము లగును.
34. యోగ్యుల సలహానుసరించవలెను, క్రొత్త ఉద్యోగసూచనలున్నవి.

35. వృధాశోకమేల? వర్తమాన విచారము కేవలము మాయ. సత్యనిత్యప్రాప్తికి
సద్గురువునాశ్రయించుము.
అయిదుగురి సాయంచే పనియగును కుమారుడు
36. వంకరదారులలో పోవలదు.
ఏదిగాజో ఏది వజ్రమో పరీక్షించి తెలుసుకొను టను నేర్చుకొనుము.
కలుగును
సద్గురు చరణముల
37. గర్వము మానినచో పరీక్షయందుత్తీర్ణత కలుగును.
నెప్పుడును మరువరాదు.
పూర్ణజ్ఞానులు కాలేరు సర్వజ్ఞ
38. పుస్తకములు చదివినంత మాత్రముననే
త్వమునకై-దైవ స్వరూపుడగు గురునియొక్క కటాక్షము కావలెను.
ఇతరుల సహాయముతో పని జరుగును
39. శ్రీసాయిని ప్రార్థించుము,
దుఃఖములు తొలగును.
శ్రీసాయి చరణములాశ్రయించినచో సర్వ
40. చింతించవలసిన పనిలేదు
కార్యములునూ సిద్ధించును.
41. భయము తొలగును వేరొకవ్యక్తి సాయమున పనినేరవేరును.
అహంకారమును విడిచి
42. కేవలస్వార్థమును,మతభేదమును వదలవలెను.
శ్రీసాయీశుని చరణము లాశ్రయించినచో అన్నియునూ సరియగును.
సద్గురు చరణాలను తాకినచో అన్నియునూ జరుగును.
43. మనసు నేకాగ్రము చేసి,
వయసు ననుసరించి
44. యోగ్యత ననుసరించియే ఫలితములుండును
ప్రవర్తించుట నేర్చుకొనుము.
సద్గురుచరణాలను శరణు
45. పనికిమాలిన వృధాఆలోచనలుమాని,
కోరినచో సమస్తము చక్కబడును.
ఎంతజీర్ణించుకోగలవో అంతియే తినుము.
46. మృదువుగా మాటాలాడుము
రెండు మాటలను నమ్మకుము వానిలో ఒకటి మాత్రమే సత్యము.
నిర్మలచిత్తముతో దైవసేవ
47. ధనార్జనకై-వక్రమార్గములో నడువవలదు
చేసినచో సఫలత సిద్ధించును.
ఈశ్వరుని సేవ
48. సరళముగానూ,నిరాడంబరముగాను నుండుము
లభించి, మనఃకామనలు నెరవేరును.
శ్రీ సాయీకృపకు ప్రత్యక్ష
49. వ్రతము పూర్తియగును సఫలత సిద్ధించును.
సాక్ష్యాధారము లభించును.

50. శ్రీసాయికి చరణాగతులైనచో కోరికలు తీరును.
51. పరీక్షాసమయము శ్రీసాయినాధుని దయకై ప్రార్థించినచో తలచినది జరుగును. దానము చేయవలెను.
52. ఖరీదైన దుస్తులకై లోభపడవలదు సాయీస్మరణము వలన బయటి గ్రామములోని పనులు పూర్తిఅగును.
53. శ్రీకృష్ణ జపమును చేయుము ఇద్దరివ్యక్తుల పరిచయముతో పనియగును.
54. కలల వెనకాల పరుగులు పెట్టవద్దు 5రూ॥లతో వివాదము నిలిచి పోవును. చిక్కువిడిపోవును. శ్రీసాయీస్మరణచే సఫలత్వము లభించును.
55. ప్రభుత్వకార్యములందు సఫలత కలుగును వేలాది జనముండ ఎన్నుకో బడెదవు. ఉత్తీర్ణుడయ్యేదవు. కలకండను దానము చేయుము.
56. శ్రీసాయిబాబా మీ మనోవాంఛలను తీర్చును మనోగతములకు సంకేతములను తెలుపును.
57. అన్నింటిని నేనే చేయుచున్నాను అను అహంకారమును వదలివేస్తే సర్వ కార్యములు సఫలమగును.
58. పడమటి దిశనుండి పనిజరుగును ఇద్దరు వ్యక్తులు పరిచయమయి ప్రశాంతి కలుగును అన్నాచెల్లెళ్ళు అప్పాచెల్లెళ్ళు కలుసుకొందురు.
59. పదిహేను రోజులలో పనిపూర్తియగును.
60. ప్రతిరోజూ సాయిబాబాకు చక్కెర నివేదించుము. 21 రోజులు అలాచేసి 22వ రోజున ఆ చక్కెర మొత్తమును దానము చేయుము. నీ కార్యము తప్పక నెరవేరును.
61. నీ దగ్గర 250 రూపాయలుండగా 5 రూ॥లు దానము చేయుటకు వెనుక ముందు లాడకూడదు. దానము చేసినచో కీర్తికలుగును. లేనిచో యిబ్బంది కలుగును.
62. సద్గురు చరణముల నాశ్రయించినచో అన్ని విషయములును వాటి కవియే సర్దుకొనును.
63. ప్రశ్నకు జవాబు నీచెంతనే కలదు 4/-రూపాయలు దానము చేయుము మనసునకు ఊరట లభించును.
64. గురువాజ్ఞను పాటించుము. సర్వమునూ చక్కబడును.

65. సంతానము,సంపత్తులు,ధనధాన్యములు అన్ని వున్నాయి, ఆ కారణంగా ప్రశ్నలు వేయకు. ఏవేవో కలలుగని వాటిని నమ్ముకొనక,-'శక్త్యను సారము నడుచుకోవడం మేలు. శ్రీసాయికి శరణాగతి చేయుట అన్ని విధములుగా శ్రేష్ఠము.

66. వాగ్యుద్ధములు విడిచిపెట్టుము. నమ్మకమును ఓర్పును కలిగి యుండును.

67. శ్రీసాయిబాబాను స్మరించుచు వున్నట్లయినచో తొమ్మిదిమాసముల పిదప కోరినది యగును.

68. విశ్వాసముంచుడు. పాడ్యమినుండి పౌర్ణమిలోపల పనిజరుగును ఊహించని సంఘటనలు జరుగును.

69. తర్కమువలన వాదోపవాదములు పెరుగును. విశ్వాసపరులకు వచ్చిన కష్టములు వచ్చినట్లే పోవును.

70. శ్రీసాయినాధుని స్మరించుటచే రోగవిముక్తి, కార్యసాఫలత కలుగును. శ్రీసాయిని మరచిపోవుటచేతనే ఈ కష్టము వచ్చినది.

71. గర్వమును, అహంకారమును విడిచి శ్రీసాయిచరణ సందర్శనము చేసినచో కార్యము సంపన్నమగును.

72. రామాయణమును పారాయణచేయుము చాలారోజులుగా జరగని సంప్రదింపులు జరుగును.

73. అనేకుల సహాయమందిననే గాని-కష్టములనుండి తేరుకొనవు శ్రీసాయి మహిమయేమిటో తెలుసుకొందువు.

74. శ్రీసాయినామ జపము చేయుచుండినచో-అనవసరముగా కలిగిన ఆపదలు అట్టే దూరమగును.

75. శిరిడీవెళ్ళి ద్వారకామాయి(మసీదు)ని దర్శించుము. దుఃఖములు దూర మగును. కార్యసఫలత కలుగును.

76. సందేహించకుము రామాయణమును పఠించుము,ఇతరుల సహాయ ముచే సంకటములు దూరమగును. కార్యము సఫలమగును.

77. శ్రీసాయిపై నమ్మకముంచుము మిత్రుని సహాయముచే కష్టముల నుండి తరించెదవు.

78. నీ చుట్టు ప్రక్కల అనేకమంది దుష్టులూ, దుర్మార్గులూ వున్నారు, నువ్వు వారితో కలివిడిగానే వుండు కాని ప్రవర్తన విషయంలో మాత్రం ప్రత్యేకముగానే వుండు.

79. సాయీ కృపవలన స్నేహితుని సహాయముద్వారా పనిజరుగును.

80. నిష్కారణముగా కష్టములు కలిగినవని శ్రీసాయికి తెలియును, సాయీ ధ్యానము చేసినచో సర్వకష్టములును సమసిపోవును.

81. శ్రీసాయిబాబాపై పూర్తి విశ్వాసము నుంచుము, ఎట్టి సందేహము కలిగి నను నష్టపోయెదవు. మిత్రుని తోడు తీసుకొని పోవుటచే సర్వకార్యము లును సక్రమముగా జరుపును.

82. శ్రీబాబాకు సర్వమును తెలియును, కష్టముల నుండి కడతేరెదవు.

83. ఇబ్బందులన్నియూవాటికవే తొలగిపోవును,కార్యసఫలత్వము కలుగును.

84. ఇది పరీక్షాకాలము, గురువాజ్ఞను శ్రద్ధగా పాటించినచో విపత్తులనుండి క్షేమముగా విడవడగలవు.

85. నాలుగువైపులనుండియూ కష్టములు క్రమ్ముకొనును. కలతపడవలసిన పనిలేదు. కరుణామయుడగు శ్రీసాయినాధుని శరణుకోరుము.

86. సుఖాభిలాషివయి-కక్కాముక్కకై చిక్కులుపడకు ముక్తుడవయ్యే మార్గము నన్వేషించుము. శ్రీసాయినాధునకు సర్వస్వ శరణాగతి చేయుటచే యధార్థమైన సుఖానుభవము దొరుకును.

87. శ్రీసాయిపై విశ్వాసముంచినచో కష్టములనుండి కడతేరగలవు. అకాల మృత్యువు తొలగిపోగలదు.

88. గడ్డుకాలము. శ్రీసాయినాధుని శరణు జొచ్చినచో సర్వకార్యములునూ చక్కబడును. తాహతుకు సరిపడు పనులనే చేయుము. ఇతరులను పరీక్షించకుము తద్వారా చికాకుపాలయ్యెదవు.

89. ఒకరాత్రి గడవనిమ్ము. రాత్రంతయుజాగరణచేయుము. బాధల నుండి బయటపడగలవు. జాగరణ చేయకున్నచో అనేక కష్టములు కలుగును.

90. చేయవలసిన పని చాలా గంభీరమైనదని గుర్తించి తక్షణమే శ్రీసాయి నాధుని శరణువేడుము. పెద్దరికము తలపై పడినను జంకకుము.

91. అహంకారమును విడిచి ఆ యీశ్వరుని శరణు జొచ్చినచో సమస్తమును బాగుగానగును.

92. భోజనము చేయునప్పుడు కోపించకుము, ఇంటికి వచ్చిన మనిషి చెప్పిన సూచనలు పాటించినచో పని జరుగును. రూ॥500 ఖర్చుతో అన్న దానము చేసినచో సర్వకార్యములందునూ పేరు పొందగలవు.

93. కష్టములకుగాని, దేహపీడలకుగానీ, భయపడవలదు. శివాలయమునకు వెళ్ళి ఆ స్వామిని సేవించుటవలన విశ్రాంతి కలుగును.

94. విచారింపకుము. రవ్వంత శాసనోల్లంఘనము చేసినను శ్రీసాయి యొక్క అండదండలున్నవి. పనియందు సఫలత కలుగును.

95. పరీక్షాకాలము-గురువాజ్ఞలు పాటించుము శ్రీసాయిని విశ్వసించి సేవించినచో దుఃఖములు దూరమగును.

96. ఏది ప్రాప్తమో దానినే చేయుము. దానితోడనే సంతృప్తిని పొందుము. భగవంతుని అండదండలున్నవి.

97. జబ్బు తగ్గుతుంది అనుకున్న పనులయ్యేందుకు ఆచరించవలసిన విషయాలు కలలద్వారా తెలుస్తాయి. ఏదైనా సద్గురువు యొక్క అనుగ్రహం వుంటేనే సుమా!

98. నిరంతర శ్రీసాయిని ధ్యానించినట్లయితే-రోగవిముక్తి కలుగుతుంది అనుకొనిన పనులు పూర్తవుతాయి, పరీక్షలలో కృతార్థులవుతారు.

99. చేసిన పొరపాటు గుర్తు తెచ్చుకొని పశ్చాత్తాపము పొందుటవలన నూతన శిక్షణ లభిస్తుంది. కొత్త కొత్త ఆలోచనలు చేస్తారు. గౌరవము కలుగు తుంది.

100. శ్రీసాయిబాబాను శరణు కోరినట్లయితే సమస్తమును చక్కబరచును.

101. గొడవలన్నీ సమసిపోతాయి. వారసత్వంగా వస్తున్న పూర్వాధికారములు, వైభవములు మరలా సిద్ధించును.

102. ధైర్యంగా ముందడుగు వేయుము. నీ స్వయంకృషియే నీకు శ్రీరామరక్ష.

103. వాద వివాదాలకు దూరంగా వుండుము నీ గురువునే శరణువేడుకొని స్థిత ప్రజ్ఞుడివి అగుము.

104. నీ చేతులమీదుగా గొప్పగొప్ప పనులు జరుగుతాయి. మీగత ప్రయత్నాలు గతంలోని వాగ్దానాలూ అన్ని ఇప్పుడు ఉపయోగపడును.

105. దైవదర్శనము లభిస్తుంది. శుభకార్యాలను నిర్వహిస్తారు. మంచి జరుగుతుంది.

106. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలతో జాగ్రత్తగావుంటేనే పనులవుతాయి మిత్రుల సలహావలన ఫలితాలు చాలా అల్పంగా వుంటాయి.

107. ఇతరేతర కుల,మత, స్థాయీ వ్యక్తులద్వారా పని ఒక కొలిక్కి వుస్తుంది మొదటి ఆలోచన ప్రకారమే ప్రవర్తించడంవలన కార్యం పూర్తిఅవుతుంది.

108. వివిధ సేకరణలు చేయుదువు నూతన వస్త్రలాభం కలుగుతుంది. దాన ధర్మాదులు చేయడంవలన చక్కటి ప్రయోజనం చేకూరుతుంది. అప్పులనుంచి మహత్వ పూర్ణమైన ఉత్తరం అందుతుంది.

109. స్నేహితులతో కలిసి-తీర్థయాత్రలు తద్వారా మనశ్శాంతి కలుగుతాయి.

110. ఒంటెద్దు పోకడవలన ప్రయోజనం లేదు, మరోవ్యక్తి సహాయము తీసుకోవడమువలన పని నడుస్తుంది సఫలతా, గౌరవము సిద్ధిస్తాయి.

111. జబ్బుచేయును. దైవనామస్మరణనుచేయుము.,ఇంటిలో నామకరణోత్సవము జరిగే సూచనలున్నాయి.

112. అతిముఖ్యమైన పత్రములను (దస్తావేజుల వంటివి దాచివుంచండి వాటి వలన ముందు ముందు లాభం కలుగుతుంది. మిత్రులసహాయం లభిస్తుంది ఇతరుల చేతిలో పెద్దరికాన్ని వుంచడంవలన చాలా గొప్ప గొప్ప పనులు పూర్తవుతాయి. యాత్రాలాభము.

113. నిశ్చింతగావుండు నిత్యమూ శ్రీసాయిని స్మరించు శత్రువులు తిరోన్ముఖులవుతారు.

114. ఏమీ పట్టని వాళ్ళలాగా ప్రశాంతంగా వుండండి. మీ భయములు, దుఃఖములు వాటికవే తొలగిపోవును.

115. తలబిరుసు తనమువలన తలవంపులగును వినయముగానూ, నిగ్రహము గానూ,వుండుట అవసరము తగవులకూ,కొట్లాటలకూ, దూరముగా నుండుము.

116. ఉదాసీనముగా వుండుట వలననే మీకు చక్కటి కీర్తిసమకూరు తుంది. ఆ ఉదాసీనత సిద్ధించుటకొరకు శ్రీసాయినామమును నిత్యమును స్మరించుకొనుడు. తద్వారా సంఘములో గౌరవము, సమస్త మయిన దుఃఖములనుండి విముక్తి కలుగును.

117. సాయికి శరణాగతులయితే మీరు సర్వబంధాలనుండి విముక్తులవుతారు. అన్ని రంగాలలోనూ మీ పనులు సఫలీకృతాలవుతాయి.

118. స్నేహితుల ద్వారా సహాయము లభించును, వ్యాధినయమవుతుంది పనిని పంచుకొనుట వలన సఫలత తేలికగా సిద్ధించును.

119. దుష్టులకు దూరముగా వుండండి తద్వారా లౌకికవిషయ విరక్తిని పొంద గలుగుతారు. వాక్కలహాలకు వివాదాలకు యెడముగా వుండండి తద్వారా మీపనులన్ని సఫలీకృతము లవుతాయి.

120. వ్రాతపని కలుగుతుంది, మీ పనిలో విజయముప్రాప్తిస్తుంది అనేకుల సహాయ సహకారాలు లభిస్తాయి.

121. నీయింట పురుడువచ్చే సూచనలున్నాయి కుటుంబం గురించి యజమాని- యజమానీ గురించి కుటుంబీకులూ అనుభవిస్తూవున్న చింతలు దూరమవుతాయి. విశేషశ్రమద్వారా ధనలాభము కలుగు తుంది. మీ కుటుంబముపట్ల శ్రీసాయిబాబా యొక్క సంపూర్ణ అనుగ్రహం సర్వదా వుంటుంది.

122. నీ తండ్రి తాతల కాలంనుంచి ఆచరించబడుతూ వస్తూన్న ధార్మిక కార్యక్రమాలు ఇప్పుడు జరగడము లేదు.వాటిని పునరుద్ధరించు. తద్వారా జరగవలసిన శుభకార్యాలన్నీ కూడా నెరవేరుతాయి.

123. శ్రీసాయి అనుగ్రహమువలన సమస్త దుఃఖములనుండి బయట పడగలరు. వ్యాధినుండి స్వస్థులుకాగలరు.

124. పక్షపాతబుద్ధిని,వదులుకో,కుటిలత్వాలూ,కూటసాక్ష్యాలువలన పనులన్నీ చెడిపోయే ప్రమాదముంది. ఏ పని ప్రారంభించినా మనస్ఫూర్తిగా నన్ను (శ్రీసాయిని)స్మరించుకుని మరీ ప్రారంభించు. తద్వారా దాని ప్రతిఫలం తనకు తానుగా మీ కాళ్ళదగ్గరగా వస్తుంది.

125. చేసిన దానినిబట్టే ఫలితమూ వుంటుంది. అద్భుతమే జరగాలంటే భగ వంతుణ్ణి ఆశ్రయించడము తప్ప మరో మార్గములేదు.

126. మీ యిష్టదైవమువలన సర్వదామీకు నుంచే జరుగుతుంది. ఏ పొర పాటు లేకుండా పూజించండి.

127. త్రికరణ శుద్ధిగా భగవంతునకు శరణాగతులైతే సర్వము ఆయనే చక్కదిద్దుతాడు.

128. దేవుని దయవలన కోరుకున్న దానికన్నా అధిక ఫలితము వూహించిన దానికన్న ఉన్నతి కల్గుతాయి.

129. మూడు వారాలలోగా లాభిస్తుంది నిత్యమునూ సాయిని ధ్యానించాలి నిదర్శనముగా శ్రీసాయి స్వప్నమున సాక్షాత్కరించును.

130. నోటి దురుసుతనమువలన-దుష్ప్రచారము జరుగుతుంది ప్రేమించే వాళ్ళకు దూరమవుతారు.

131. ఫలాపేక్ష వదిలి పనిచేస్తే మంచిది,భారం దేవునిపై వేస్తే భారీగానే ఫలిస్తుంది.

132. గెలుపుకోసం ఒకరినొకరు మోసగిస్తున్నారు. ఎవరు ముందుగా మోసాన్ని త్యజిస్తారో-వారు త్వరలోనే చాలా ఉన్నతిని పొందుతారు.

133. నిరంతరం శ్రీసాయిధ్యానం చేయడంవలన మనసు కుదుటపడు తుంది. తద్వారా మంచిమార్గం సిద్ధిస్తుంది.

134. ఏది జరగాలనివుందో, అది జరగక మానదు. ఇష్టం లేకపోతే వెళ్ళవద్దు కాని కలుగజేసుకోవద్దు, నిష్ఠూరాలు అనవసరములు.

135. సాయికి భోజనం నివేదిస్తే త్వరలోనే సుఖసంతోషాలు కలుగుతాయి.

136. సందేహాలు వదలనిదే సమస్యలు తేలవు సందేహాలు తొలగాలంటే శ్రీ సాయిబాబాకు శరణాగతి చేయాలి.

137. సందేహములను విడువుము. శ్రీసాయిని శరణుకోరుము. ధైర్యముగా ముందడుగు వేయుము. శ్రీసాయికృపతో కార్యము ఫలించును.

138. భేదభావములను వదిలివేస్తే, అన్నీ సక్రమముగా జరుగుతాయి, సమ దృష్టి నలవరుచుకుంటే సాధించలేనిది యేదిలేదు.

139. కోరినవారు కలుస్తారు. వెతుకుతూన్నది లభిస్తుంది. త్వరలో ప్రయాణం తగలబోతూవుంది.

140. మీద్వారా గొప్పపని జరగవలసివుంది. రవ్వంత అహంకారాన్ని వదులు కుంటే రాజాలా బ్రతుకగలరు. గతానుభవాలు లాభిస్తాయి.

141. వూగిసలాడవద్దు, శ్రీసాయిని స్మరించుతూవుంటే ఒకే నిర్ణయం మిగులు తుంది. అదే మేలవుతుంది.

142. జబ్బు నయమవుతుంది. దుఃఖం మెల్లగా నివారింపబడుతుంది. శ్రీ సాయిని-ధ్యానించడం వలన బుద్ధిసక్రమంగా వుంటుంది.

143. చాలా జాగ్రత్తగా వుండవలసిన కాలమిది. స్నేహితులను సంప్రదించడం, శ్రీసాయి ధ్యానం చేయడంవలన పేరు ప్రతిష్ఠలు కలుగుతాయి.

144. కూడబెట్టిన కొద్దీ-ఇంకా ఏదో కొత్తది వుంచితే ఉంటుంది, చేరువవారి నుంచి చీటివస్తుంది. కాస్తంత దానధర్మాలు చేస్తువుంటే మేలు కలుగు తుంది.
145. సాయిబాబా యెవ్వరినీ దగాచేయడు సహనంతో వుంటే అన్ని సర్దు కుంటాయి.
146. ముఖంచాటువేసి తిరుగుతున్న వాళ్ళలోని మోసగాడిని పసిగట్టగలిగితే సర్వం శుభంగా ముగుస్తుంది.
147. తీర్థయాత్రవలన కోరికలు తీరుతాయి,శిరిడీయాత్ర చేస్తే శీఘ్రఫలితాలు కలుగుతాయి.
148. ఎంత ప్రయత్నించినా-ఇతరుల సహకారం లేనిదే పనులుకావు, శ్రీ సాయీ స్మరణమువలన పేరు ప్రతిష్ఠలు కలుగుతాయి.
149. తప్పు తెలుసుకుంటే క్రొత్త మార్గములు దొరుకుతాయి. కీర్తి ప్రతిష్ఠలు కలుగుతాయి.
150. శ్రీసాయిని తిరస్కరించడంవలననే కష్టాలువచ్చాయి. పశ్చాత్తప్తులై శరణుకోరితే సర్వము బాగవుతుంది.
151. ప్రశాంతత లభిస్తుంది,అలసటలు తీరుతాయి ఆనందముగా ఉంటుంది.
152. ఇక సుఖంగా ఉందామనుకున్నపుడల్లా ఏదో కష్టంవచ్చి పడుతూనే వుంటుంది భయం లేదు శ్రీసాయిని ధ్యానిస్తుంటే అన్ని ఇబ్బందులూ తొలగి గెలుపు లభిస్తుంది.
153. అవసరమైన దానిని కొంతయినా సమకూర్చుకుని తరువాతనే రంగం లోకి దిగడము మేలు.
154. శ్రీసాయిని శరణు వేడడమువలన సర్వవ్యాధులూ తొలగి స్వస్థత కలుగు తుంది.
155. శ్రీసాయిని స్మరించుతూఉంటే-సజ్జన సాంగత్యం తీర్థక్షేత్ర దర్శనము తద్వారా పెట్టుబడికి వందరెట్లు లాభము కలుగుతాయి.
156. శ్రీసాయిబాబాయందు నమ్మకముంచి, లాభాన్ని వదలిపెడితే సమస్య పరిష్కరింపబడుతుంది.
157. శ్రీసాయిని నమ్మి సేవించితే-సప్త సముద్రాలకుఅవతలవున్నా సరే రక్షణ లభిస్తుంది.
158. అంతా దైవలీల. ఇష్టదైవాన్ని మర్చిపోకుండా పూజిస్తుంటే అంతా సుఖమే.
159. మహర్దశ పట్టబోతూఉంది, స్థానచలనం తద్వారా ఔన్నత్యం భోగ భాగ్యాలూ కలుగబోతున్నాయి. ఆ సుఖాలలో మునిగి దైవాన్ని మాత్రము విస్మరించవద్దు.

160. నటనలు నయవంచనలు, అకారణ కలహాలు-మానుకుంటే అంత మేలు జరుగుతుంది.
161. శ్రీసాయీ స్మరణం మానకుండా,నీకృషి నీవు చేయడమువలన అంతిమ విజయం లభిస్తుంది.
162. ఏదో ఒక ఉద్యోగం వస్తుంది.
163. అన్నీ బాగుచేస్తాను శిరిడీవచ్చి సాయి దర్శనం చేకుంటావా?
164. శ్రీసాయిని ధ్యానించడమువలన సమస్తమూ ఆనందమయమవుతుంది. విషయాసక్తి-వైరాగ్యభావం ఏకకాలంలో కల్పించే గందరగోళాలు తొలగిపోతాయి.
165. శుభకార్యం తప్పక జరుగుతుంది శ్రీసాయిబాబాను స్మరించడము మానవద్దు.
166. శిరిడీయాత్ర చేసినచో చింతలు నశించిపోతాయి.
167. కలిసిమెలిసి వుండడమే శ్రేయస్సు. తప్పు ఎవరిదైనా సరే గతం గతః.
168. శ్రీసాయిని స్మరించుతూండండి వారంరోజులలో లబ్ధిపొందుతారు ప్రసిద్ధ దైవదర్శనం జరుగుతుంది.
169. నెలలో పూర్తికానుంది శ్రీసాయిధ్యానంవలన నష్టద్రవ్యలాభం శుభకార్యం జరుగుతాయి.
170. ఓర్పువహించు, అనుమానాలు పెంచుకోవద్దు శుభకార్యము జరుగు తుంది. మిత్రుల వలన మేలుకానున్నది.
171. మీ మంచిని లోకం గుర్తిస్తుంది పొరుగు వూరునుంచి శుభవార్త తెలు స్తుంది. శ్రీసాయీధ్యానమువలన అదివారమునుండే మీ పనులు తేలిక బడతాయి.
172. దైవదర్శన ప్రాప్తి, శుభం, లాభం.
173. యోగించే సంతానము కలుగుతుంది. వారివలన పనులూ తద్వారా లాభాలూ కలుగుతాయి.
174. పూర్వవైభవం మళ్ళీ లభిస్తుంది, సాయిని స్మరించండి కలహాలు సమసి పోతాయి.
175. సర్వకార్యాలలోనూ సత్వరసిద్ధికి శ్రీసాయిబాబాను శరణు వేడుకోండి.
176. ఎంత ప్రశాంతంగా వుండగలిగితే-అంత లాభము కీర్తి కలుగుతాయి.
177. మాటా మాటా పెరుగుతుంది. నిత్యం దైవదర్శనం మానకండి మానితే కష్టాలలో పడవచ్చును.

178. ఆత్మస్తుతి పరనింద మానివేస్తే ఆగిపోయిన పనులు ఆరంభమవుతాయి శిరిడీవెళ్ళి సాయిని దర్శిస్తే అతి త్వరలోనే సర్వకార్యాలూ సఫలీకృతా లవుతాయి.

179. ఏ పరీక్షలోనయినా ఉత్తీర్ణత, సత్కీర్తి, దక్షిణదిక్కునుంచి చక్కటి సహ కారం అందుతుంది.

180. మతభేదాలు మానండి తలచినపని కావాలంటే ఇతర మతస్థులు పూను కొనక తప్పదు సాయిని స్మరించండి.

181. మీలోని మంచి బయటపడుతుంది, నిందించినవాళ్ళు పశ్చాత్తాపడ తారు, చెడుతొలగి మంచి జరుగుతుంది.

182. సద్గురువును శరణుకోరి ఆశ్రయించండి, వ్యర్ధవాదాలు మాని గురు సేవలో లీనమవడం మేలు.

183. దుష్టులకు దూరంగా వుండటం, వాద వివాదాలకు దిగకపోవడం-నిరాశ చెందకపోవడం, సాయిని స్మరించడం, శ్రేయస్సును కల్గిస్తాయి.

184. శిరిడీయాత్రచేసి శ్రీసాయిబాబాను దర్శించి శరణాగతి చేయండి, మీ కష్టములన్నీ మరుక్షణమే మటుమాయమైపోతాయి. పుత్రలాభం-లేదా -సమాగమం సిద్ధిస్తాయి.

185. పుష్యమీ నక్షత్రయుక్త గురువారంనాడు గొప్ప సంఘటన జరుగుతుంది.

186. శ్రీసాయి ధ్యానంవలన-చికాకులు తొలగి ఆశించేదానికన్నా అధికమైన పేరు ప్రతిష్ఠలను పొందుతారు.

187. సత్కార్యాలు జరుగుతాయి, దుఃఖాలు దూరమవుతాయి, తలచిన పనులు నెరవేరుతాయి-ఒక్కరికైనా భోజనం పెట్టాలి.

188. పరీక్షలో ఉత్తీర్ణులవ్వాలన్నా, ఉద్యోగం లభించాలన్నా, తలచిన పనులు పూర్తి కావాలన్నా శ్రీసాయిని ధ్యానించాలి సేవించాలి.

189. సాయిని సేవించండి,నవంబర్,డిసెంబర్‌లలోతలచినకార్యం నెరవేరును.

190. తండ్రియొక్క మంచితనమువలన సంసారంలో సుఖం యేర్పడు తుంది చింతలు చితికిపోతాయి.

191. చర్చలతోటి ప్రశ్నలతోటి తెమలదు, గురివున్న వ్యక్తిని ఆశ్రయించడం మేలు.

192. ధార్మిక విషయజ్ఞానంలొ కూరుకుపోక తప్పదు శుభకార్యాలు జరుగు తాయి.

193. శ్రీరాముని, శరణు వేడితే-సత్వర కార్యజయం, సత్కీర్తి లభిస్తాయి.

194. ఆవేశపడి-యోగ్యతాపత్రాల (సర్టిఫికెట్స్)నూ దస్తావేజులనూ పాడుచేసు కొవద్దు. భవిష్యత్తులో వుపయోగిస్తాయి. ప్రస్తుతానికి స్వయంకృషి నవలం భించడమే శ్రేయస్సు. పొరుగూరు వెళ్ళాల్సివుంటుంది.

195. శాంతంగాఉండి, సాయిని స్మరిస్తూ-కాస్తంత సహనం పాటించితే మీ శత్రువు-పేరుకూడా మిగలకుండా పోతాడు.

196. ఇంటిలో బారసాల జరుగుతుంది, కాని జబ్బుపడే అవకాశంవుంది, సాయీ స్మరణ-సర్వశ్రేయస్కరం.

197. మనశ్శాంతి చిక్కుతుంది, స్నేహితులతో కలసి తీర్థయాత్రలు చేసే అవకాశాలున్నాయి.

198. శ్రీసాయిని స్మరించడంవలన సాయిలీల లెంతటివో తెలుస్తాయి.

199. సాయిని ధ్యానించుచూ వున్నట్లయితే - సద్వార్తా శ్రవణం దుఃఖనాశనం, మంచిపేరూ కలుగుతాయి.

200. ఈరోజు తర్వాత వచ్చే ఆదివారంనాడు లాభం కనిపిస్తుంది,నూతన పరిచయాలు లభిస్తాయి,వారిలోని యువతరంవలన మీపనులు జయమవుతాయి.

201. గుర్తింపు లభిస్తుంది,శ్రీసాయి స్మరణంవలన మనశ్శాంతి కలుగుతుంది.

202. పాతజ్ఞాపకాలు తరుముతాయి. శ్రీసాయిని ఆశ్రయించడంవలన అన్ని చిక్కులు విడిపోతాయి.

203. సద్గురువునో, నన్నో (శ్రీసాయిబాబానో)స్మరించుకుంటూ ఉన్నట్లయితే అనుకున్నవి అనుకున్నట్లే జరుగుతాయి.

204. జరిగినది జరుగుతున్నదీ అంతా శ్రీసాయి అనుగ్రహమే తప్ప-స్వంత ప్రతాపాలుకావని తెలుసుకొని వినమ్రులై ఈ తమాషా ముగింపుకు నిరీక్షించాలి.

205. కుట్రలూ కుహకాలూ-కుత్సితాలూ కూట సాక్ష్యాలూమాని-శ్రీకృష్ణా రాధన-కృష్ణజపం-అన్నదానం చేయాలి అలాచేస్తే అన్నీ వాటికవే అమరు తాయి, స్త్రీవలన లాభిస్తుంది.

206. స్వంత తెలివితేటలని అటకమీదపడేసి గురువుగారు చెప్పినదే వేదంగా భావించి అధ్యయనంచేసే-ఈ పరీక్షేమిటి? ఏ పరీక్షలోనయినా ఉత్తీర్ణత లభిస్తుంది. సాయిని స్మరిస్తుంటే సందేహాలు తొలగుతాయి.

207. కాఠిన్యంతో పనేలేదు మృదువుగా ప్రవర్తించడం వలననే అసలురహస్యం బయటపడుతుంది, అందరినుంచి ప్రేమ లభిస్తుంది మంచిపేరు కలుగుతుంది.

208. స్నేహితులతో కలిసిచేసే తీర్థయాత్రలవలన చికాకులు తగ్గి చిత్తశాంతి లభిస్తుంది.

209. ఏదిమంచి, ఏదిచెడు అనే నిర్ణయాలు చేయవద్దు సర్వందైవాధీనం అని మనస్ఫూర్తిగా నమ్మి- శ్రీసాయీ ధ్యానంలో లీనంకండి.

210. నంగికరులూ, దొంగ దుఃఖాలు అనవసరం, శ్రద్ధా (విశ్వాసం) సాబూరీ సహనం కలవాళ్ళమీదనే సాయియొక్క విశేషమైన కృప ఉంటుంది.

211. తొందరపడవద్దు, శ్రీసాయునిస్మరిస్తూ కొన్నిరోజులు ఓర్పు వహిస్తే అన్ని సర్దుకుంటాయి.

212. శ్రీసాయి ధ్యానం-విడువకుండా చేస్తే ఏవిషయంలోనూ లోటు జరుగదు.

213. శ్రీసాయికి కావలసినవి ప్రేమానురాగాలేగాని పైపై కబురులుకావు, మనసులో ఒకటీ మాటలో ఒకటీ మానేసి ఏంకావాలో తేల్చుకుని స్థిరంగా కోరితే ఈసాయి తప్పక నెరవేరుస్తాడు.

214. ఝుంఝూటాలూ వూగిసలాటలూ వలన పని తెమలదు సద్గురువు నాశ్రయించడమే సరియైన మార్గం.

215. చేసిన కష్టం వూరికేపోదు, పరోపకారం సత్ఫలితాన్నిస్తుంది. ఎదురు చూడాల్సిన పనిలేదు. ఆ సత్ఫలం వెతుక్కుంటూ వస్తుంది.

216. వ్యాధులనుంచి బాధలనుంచి విముక్తి కలుగుతుంది. ఒకటొకటిగా మీద పడిన కష్టాలు ఒకటొకటిగానే తొలగిపోతాయి. శ్రీసాయీ స్మరణం శ్రేయస్కరం.

217. ఇతరులకి నీతులు చెప్పడంమాని-ఎవరి బ్రతుకు గురించి వాళ్ళు పాటు బడితే-శ్రీసాయి కృప తప్పక లభిస్తుంది.

218. శ్రీసాయిధ్యానం చేస్తూండడంవలన స్వప్నముల ద్వారా సరియైన విధానాలు సూచించబడతాయి.

219. శ్రీసాయి-విశ్వరూపుడు,విశ్వజనీనుడు,విశ్వకళ్యాణకరుడు అని విస్మరించవద్దు,స్వార్థంతో-ఇతరులకు హాని కలిగించే కోరికలు తగవు,శ్రీసాయి బాబాకు అగరవత్తులు(ధూపం) వెలిగించి-కొబ్బరికాయ కొట్టినట్లయితే ఇతరులకు ఏమాత్రమూ కీడు కలిగించని కోరికలన్నీ తీరుతాయి.

220. మతిలేని పరిశోధనలూ,మతిలేని తర్కాలూ అనవసరం శ్రీసాయి నాధునియందు సంపూర్ణ విశ్వాసంతో ధ్యానంతో చేయడ మొక్కటే-అన్ని పరిస్థితులను చక్క చేయగలదు.

221. తండ్రిగారి సేవా వారసత్వం తటస్థిస్తుంది స్నేహం పదిమందితో పరిచయం, దక్షిణదేశయాత్ర కలుగుతాయి,పాతజ్ఞాపకాలు త్రవ్వుకోవలసి వస్తుంది.

222. ఇతరుల వస్తువులు ముట్టుకున్నాసరే ఇబ్బందులే కల్గుతాయి, ఇచ్చే దానమేదో ఇష్ట పూర్వకంగా యివ్వకపోతే నష్టమే కలుగుతుంది.

223. దిగులు పడవలసిన పనేలేదు నిత్యమూ శ్రీసాయిని స్మరించడంవలన పరిస్థితులన్ని వాటికవే చక్కబడతాయి.

224. శ్రీసాయిస్మరణంచేస్తు-పకీరుకిగాని సాధువుకుగానీ 1 రూపాయినీ యాలి,అన్నదానం చేయాలి అలాచేస్తే వెదుకులాడుతున్న వస్తువు దొరుకుతుంది మనోభీష్టములు నెరవేరుతాయి.

225. చెలాయించే జులుమునుబట్టి,కృషినిబట్టి,ప్రేమనుబట్టి,భక్తినిబట్టి-ఆ సమైక్య స్వరూపమే ఫలంగా లభిస్తుంది. సరైన పంధాని యెంచుకోవడ ఉత్తమము.

226. ఆత్మస్తుతి-పరనింద-మానివేయాలి పరులలోని చెడును దూషించడం మాని-మంచినే తీసుకోవాలి 'సాయిరాం'అని జపిస్తుంటే-అన్నీ నెరవేరుతాయి.

227. పక్షపాతబుద్ధిని వదిలేస్తే పనులవుతాయి, ఇష్టదైవం కలలోకనబడి కొన్ని సంకేతాలనీయడం జరుగుతుంది.

228. యువతరంవలన లాభిస్తుంది, నూతన విషయాలు తెల్సుకుంటారు వచ్చే ఆదివారం యోగకరంగా వుంటుంది.

229. అపేక్షారహితంగా పనిచేస్తే -అన్ని పనులు సఫలాలవుతాయి శ్రీసాయి అండదండలున్నాయి.

230. ఈ విషయంలో బాలనాయకత్వం, బహునాయకత్వం స్త్రీ నాయకత్వం పనికిరావు శ్రీసాయికి శరణాగతి చేసి శ్రీసాయి నామస్మరణం చేస్తు మూడు పూటలు ఓర్పుపడితే పని ఒక కొలిక్కి చేరుతుంది.

231. సందేహాలను అవతలపెట్టి, సంపూర్ణ విశ్వాసంతోనూ మనస్ఫూర్తిగానూ, శ్రీసాయికి టెంకాయను నివేదించితే-స్నేహితుల సహాయలబ్ధి తద్వారా-ఆగిపోయిన వ్యవహారాల పురోగమనం జరుగుతాయి.

232. అస్తిమితమైన మనసుతో ఆలోచనలు చేస్తే-తప్పుడు నిర్ణయాలూ, తలబాదుకోవడమూ తప్పదు దేవీపూజ చేయడం ఖడ్గమాలా స్తోత్ర. పారాయణమూవలన ఈపదిరోజులూ ఎలాగోలా గడచిపోతాయి, స్థిరచిత్తంకోసం శ్రీసాయీ స్మరణం చేయడం శ్రేయస్కరం.

233. ముద్దొచ్చినప్పుడే చంకెక్కాలి అనే సామెతని మరచిపోకూడదు పొరుగూర్లకి వెళ్ళాల్సిరావచ్చును. ఇంట్లో భోజనంచేసి బయలుదేరడం సర్వోత్తమం.

234. కష్టసుఖాలన్నిటికి-చేసుకున్న కర్మమే కారణం. వాటిని లక్ష్యపెట్టకుండా శ్రీసాయిబాబాను ధ్యానం చేయడంవలన మనశ్శాంతి, ఆత్మస్థైర్యం, సదవకాశప్రాప్తి.

235. వృద్ధులను గౌరవించాలి,పెద్దరికమును యెవ్వరైనా గౌరవించవలసిందే -పని జరిపిన కీర్తిని మీరే పొందుతారు.

236. శ్రీసాయిబాబాయందు భక్తి ప్రవత్తులు కలిగివున్నట్లయితే-పూర్వజన్మ పుణ్యం కూడా కలిసివచ్చి ఎటువంటి బంధాలను. చైనాసరేవిముక్తి కలుగుతుంది.

237. ఇద్దరు ముగ్గురు సహకరిస్తేనేగాని పనిఅవదు కాని- ఆ సాయపడేవాళ్ళలో ఒకర్ని ఎక్కువగానూ,ఒకర్ని తక్కువగానూ,కాకుండ సమదృష్టితో గౌరవించాలి.

238. మనశ్శాంచల్యంవల్లనే ఇంతమధన-గుండె కుదురుచేసుకుంటే-అన్ని పరిస్థితులూ వాటికవే చక్కబడతాయి, ప్రయాణాలద్వారా ఎన్నో కొత్త విషయాలు తెలుస్తాయి.

239. శ్రీ సాయిబాబాను తులసిదళాలతో అలంకరించు తరువాత తమాషా చూడు.

240. అన్నంతినడం మానివేసి-అన్నదానం చేయి అవతలివాళ్ళు తింటుంటే అశపడకుండా ఎన్నాళ్లుండగలవో చూడు అన్నాళ్లే నీ కష్టాలు.

241. సుఖ దుఃఖాల పట్ల సమదృష్టి కావాలి, తెల్లవారితే చీకటి పడదా? చీకటి పడితే తెల్లవారదా?

242. దురభిమానాన్ని దూరం చేసుకుని, శ్రీసాయి చరణాల నాశ్రయించు, అన్ని రకాల మేలు జరుగుతుంది.

243. శిరిడీ వెళ్ళి-శ్రీసాయిని ఆరాధించినట్లయితే-సంవత్సరాల తరబడి స్తంభించిన వ్యవహారాలన్నీ చకచకా నడిచిపోతాయి.

244. శ్రీసాయీ చరణాలపై తలవాల్చి శరణు కోరడంవలన మాత్రమే - తలచిన పనులు జరుగును.

245. సంతాన సౌఖ్యం యశఃప్రాప్తి తల్లిగారిని దృష్టిలో వుంచుకొని,ఆవిడ పేరున అన్నదానము చేయడమువలన అనుకోని లాభం సాధుజనసేవ సమకూరుతాయి.

246. శ్రీసాయీనామస్మరణము చేస్తూండడమువలన మూడు రోజులలో - దుఃఖం దూరమవుతుంది.

247. ఎందుకొచ్చిన దుఃఖమిది? శ్రీసాయిబాబాను నిత్యం స్మరిస్తూన్న ట్లయితే- అడుగ డుగునా ఆయన మహిమ కనబడుతుంది. మీ ఇబ్బంది విడిపోతుంది.

248. శ్రీసాయిని నమ్మి స్మరిస్తుంటే కార్యం సఫలమవుతుంది దుఃఖాలు దూరమవుతాయి. నిదర్శనంగా శుభవార్తా శ్రవణం జరుగుతుంది.

249. శ్రీసాయిని శరణువేడితె-కష్టములు కడతేరిపోతాయి. భార్యా, పుత్ర- లేదా భర్త, పుత్రసౌఖ్యం కలుగుతుంది. గొప్పవాళ్ళ దర్శనం.

250. శ్రీసాయిబాబాపట్ల మరింతగా విశ్వాసాన్ని వుంచుచూడు, గూడు, గుడ్డా, ఇతర ఖర్చుల విషయముతో ఏ క్షణము కూడా ఏ లోటురాదు.

251. శ్రీసాయీస్మరణ మానకండి మీరక్షణభారాన్ని ఆయనేవహిస్తారు. ప్రమాదాల నుంచి తప్పించుతారు. హద్దులుదాటి ప్రవర్తించవద్దు, స్వగ్రామము నుంచిపొరుగు ప్రాంతాలకుగాని పొరుగూర్లకుగాని వెళ్ళవద్దు.

252. ప్రతీరోజా మూడుపూటలా మీకోరికను చెప్పుకుని శ్రీసాయిబాబా వూదీ ప్రసాదాన్ని నుదుట ధరిస్తువున్నట్లయితే త్వరలోనే కోరిక నెరవేరు తుంది.

253. మురికి నీళ్ళలో ఇండుపకాయను పిండగానే నీళ్లు తేటపడునట్లుగా - శ్రీసాయీ నామస్మరణం ద్వారా కల్మషాలుతొలగి యదార్థం బైట పడుతుంది.

254. అవిశ్వాసం,ఆసహనం అనే రెండింటివల్లనే పనులన్నీ పాడవుతున్నాయి. శ్రద్ధా సాబూరీయుతంగా సాయినిధ్యానిస్తే సర్వమూ సానుకూలమవుతుంది.

255. అదృష్టవంతులు శ్రీసాయిబాబాకు 2 రూపాయలకు తక్కువకాకుండా దక్షిణతో సహా పుష్పాక్షతలూ తాంబూలము సమర్పించి కలుగబోయే శుభానికై ఎదురు చూడడమే కర్తవ్యం.

256. శ్రీసాయిబాబాను ఆశ్రయించి విడవకుండా స్మరించితే కష్టాలు కడతేరి పోతాయి, కుటుంబముతో సహా పండుగ చేసుకోగలుగుతారు.

257. రెండు మ్రొక్కులు బాకీ వుండిపోయాయి, ఇవి తీర్చివేసినట్లయితే చాలు (తిరుపతి బాలాజీ) శ్రీసాయీ కూడా ప్రసన్నులవుతారు.

258. పెద్దవాళ్ళ ఆజ్ఞ ప్రకారం నడుచుకోవడంవలన మంచి జరుగుతుంది. ప్రయాణంవలన పనులు సఫలమౌను.

259. శ్రీసాయి స్మరణమును మానవద్దు సాయికృపవుంది దుఃఖించాల్సిన పనిలేదు. ఎవరైనా బ్రాహ్మణునికి పంచలచాపు దానం చేయడంవలన పనులు త్వరత్వరగా జరుగును.

260. తొందరపడవద్దు ఇవ్వాళచేయదలచుకున్న పనిని మరోసారి బాగా ఆలోచించి రేపు చేయవచ్చును. ముందుగా అన్నదానము చేసినట్లయితే ఒక సామాన్యుడెవడో ముందుకు వచ్చి కార్యసఫలత కలిగిస్తాడు.

261. అనుభవజ్ఞుని సలహా సంప్రదింపుతో ముందడుగు వేయటం మంచిది, తొందరపడి పరుగులు తీస్తే తూలి పడాల్సివస్తుంది, పుస్తక జ్ఞానాన్నో మూలపడేసి-పూర్తి విశ్వాసంతో శ్రీసాయిని పూజించు.

262. కుటుంబబాధలు తొలగును, భార్యాభర్తల అభిప్రాయ భేదాలు అంతరిస్తాయి.

263. బాధపడవద్దు నష్టం భర్తీ అవుతుంది. ప్రయాణంవలన సాధుసజ్జన సాంగత్యం కలుగుతుంది.

264. మంత్ర తంత్రాల జోలికివెళ్ళి మాయలలో చిక్కుకోవద్దు,మనస్ఫూర్తిగా శ్రీసాయీ ధ్యానాన్ని చేయడమువలన -పశ్చాత్తాపం పొంది, మళ్ళా ఆ పాపాలు చేయడము మానివేయడమువలన-క్రొత్త క్రొత్త పనులు కార్య రూపము ధరిస్తాయి.

265. జరిగిందెటూ జరిగిపోయింది, జరగబోయేదెటూ జరుగుతుంది ఝంఝాటం వదలిపెట్టి శ్రీసాయి ధ్యానంలో లీనమైతే జరగబోయేది మంచే అవుతుంది.

266. తెరిపిలేని శ్రీసాయిస్మరణమే హృదయభారాన్ని తేలికపరుస్తుంది. అనవసరమైన ఆలోచనతో మనసుపాడు చేసుకోవద్దు అన్నీ చక్కబడ బోతున్నాయి.

267. కొంచెం ఎక్కువ కష్టపడాల్సి వచ్చినా-ఆధిపత్యం చేజిక్కుతుంది ఇటు వంటియోగం అందరికిలభించదు.

268. పని జరిగేందుకు ఇంకావారం రోజులుపడుతుంది. ఈ లోపల ముగ్గురు మనుష్యుల సహాయం అవసరం వుంది.

269. అర్థబలం, అంగబలం ఎన్నివున్నా-దైవబలంలేనిదే ఏదిజరగదు, ఆ దైవం అనుగ్రహిస్తే దుర్బలులు కూడా దోర్దండులే అవుతారు-అర్థమైనది కదా.

270. లోకప్రియత్వం కీర్తిసిద్ధిస్తాయి సాధించిన కార్యానికి సర్వులూ ఆశ్చర్యపోతారు.

271. ఊహిస్తున్నంతగా యేదీ చెడిపోలేదు, ఉన్నంతలో తృప్తి భగవంతుని పట్ల భక్తి పెంచుకుంటే సర్వం సుఖమయమవుతుంది.

272. కోరికలు తీరటానికి- శ్రీసాయి ఆరాధాన మొక్కటే చేరువదారి.

273. 'స్వర్గం-నరకం' అనేది అనుభవించడానికే ఈ జన్మనెత్తింది, అది గుర్తుంచుకొని శ్రీసాయీ స్మరణం చేయడమే సర్వోత్తమం.

274. ఈసాయిధ్యానం చేయడంవలన చాలానాళ్లుగా స్తంభించిన వ్యవహారాలు అమలులోనికి వస్తాయి. శుభం జరుగుతుంది.ఆనందం మిగులుతుంది.

275. తిరుపతి దేవుడు బాలాజీకి మ్రొక్కుతో-మరునాటి సంవత్సరానికల్లా ఫలితం కలుగుతుంది.

276. మనసులో అన్ని ప్రశ్నలుండగా ఇదేం ప్రశ్న? ఏ ప్రశ్నకయినా సరే నీ కొకటే సమాధానం శ్రీసాయిబాబాను ఆశ్రయించడమే సరైన మార్గము.

277. శ్రీసాయీ ఆరాధనవలన ఎటువంటి కీడయినాసరే తొలగిపోతుంది. పరిచయపత్రము (ఐడెంటిఫికేషన్ కార్డు లేదా రికమెండేషన్ లేటర్ లేదా రేషన్ కార్డులవలన ప్రయోజనము కలుగుతుంది.) దూకుడు తగ్గించి పెద్దలు చెప్పినట్లు నడచుకోవడం శ్రేయస్కరము.

278. అనుమానించకుండా నమ్మాలి. అవమానమనుకోకుండా ఆ విశ్వాస్వాన్ని ప్రకటించగలగాలి, అప్పుడే కోరికలు తీరుతాయి, కానుకలు చేరుతాయి ఆనందం ప్రాప్తిస్తుంది.

279. వృధా చర్చలనవసరము. సర్వమూ తెలిసిన 'సాయి'వుండగా ఎందు కాసోది? సహనంతోవుంటే సకలమూ శుభమవుతుంది.

280. కష్టములు కలకలమూవుండవు శ్రీసాయిబాబా-పేరున 8రూ॥లు దానంచేసి ఆమీదట జరిగే అద్భుతంచూడు.

281. పక్షపాతభావంవలనే అనేక బాధలు కలుగుతున్నాయి, అవన్నీ ప్రక్కకు పెట్టి శ్రీసాయిని స్మరిస్తుంటే సర్వము సుఖమయమవుతుంది.

282. కోరికకు తగినదానం చేయడమువలన వాంఛా పరిపూర్తి అవుతుంది. లోభం వదులుకోవాలి సుమా!

283. చాలా దుఃఖంగావుంటుంది. రాత్రింబవళ్ళు శాంతిలేని దుఃఖం శ్రీ సాయిని స్మరించుతూ అన్నదానము చేస్తే చింతలన్నీ చితికిపోతాయి. శిరిడీ ప్రయాణం సిద్ధిస్తుంది. స్నేహితుల సాయం లభిస్తుంది.

284. తానొకటితాలిస్తేదైవం ఇంకొకటి తలస్తాడు భగవంతుడు ఖచ్చితముగా మేలేచేస్తాడు, శ్రీసాయీ స్మరణముతో నిశ్చితముగా వుండి- అంతా మనమంచికే అనే భావాన్ని పెంచుకోవడము అవసరము.

285. 'సంశయాత్మా వినశ్యతి' అనుమానాలున్న వాళ్ళకి అనర్థాలు తప్పవు, ఇబ్బందులలో ఇరుక్కునేలోపలనే శ్రీసాయిని శరణుకోరి ధ్యానం చేస్తు వున్నట్లయితే తక్షణమే మార్గము కనబడుతుంది.

286. చైత్రశుద్ధ నవమినాడుగానీ, శయన(ఆషాడ శుద్ధ) యేకాదశినాడుగాని శుభం కలుగుతుంది ప్రభుత్వ సంబంధితాలైన పనులు కూడా జరిగి విశేషముగా ధనలాభమవుతుంది. శిరిడీయాత్ర చేసినట్లయితే మహా నగరాలలో జీవించే అవకాశము లభిస్తుంది.

287. రెండుమూడేళ్ళ క్రిందట మిత్రులతోటి 'తీర్మానం' అమలు జరుగ బోతుంది. వాల్మీకి రామాయణం లేదా మీభాషలోని రామాయణ మును పారాయ ణం చేయాలి. కనీసం సుందరకాండనైనా పారా యణం చేయడం శ్రేయస్కరము, వీలైనంత త్వరలో భద్రాచలం వెళ్ళీ శ్రీరామ దర్శనము చేసుకొని అక్కడ కనీసం ఇద్దరికైనా భోజనము పెట్టాలి. వేసవికాలం చలివేంద్రం పెట్టించడం సర్వ శుభాలనూ కలిగిస్తాయి.

288. మంత్ర తంత్రాలకందని అనూహ్య సంఘటన ద్వారా సర్వకార్యాలూ సఫలీకృతాలవుతాయి. కానీ అటువంటి అద్భుతము జరగాలంటే శ్రీ సాయిబాబాను ధ్యానించడము మొక్కటే మార్గము.

289. భగవదనుగ్రహం వుంది కలలు నిజమవుతాయి.

290. బంధ విముక్తికయినా, బాధా విముక్తికయినా సరే శ్రీసాయిని శరణుకోరి ధ్యానించడ మొక్కటేదారి.

291. అత్యంత సుందరమైన.భగవదంతునిసృష్టిని చూసి ఆనందించడములో తప్పులేదు. స్వంతము చేసుకోవాలనే స్వార్ధమువల్లనే సమస్త యాతనలూ కల్గుతున్నాయి. సాయినిశరణు కోరరాదా స్వార్థాన్ని సమూలంగా తొలగించి వేయమను?

292. శ్రీసాయిబాబా యొక్క ఊదీ ప్రసాదాన్ని సర్వదానుదుట దరిస్తూండడం మంచిది,చక్కటి భోజనం సద్వార్తాప్రాప్తి ఆనందోత్సాహాలూ కలుగుతాయి.

293. సమస్తమైన భారాలన్నీ శ్రీసాయి భరిస్తుండగా ఎందుకొచ్చిన ప్రశ్నలివి? ఇప్పుడున్న భోగభాగ్యాలూ, కీర్తి ప్రతిష్ఠలూ ఈ అదృష్టం చాలదా?

294. పెత్తనం ఎవ్వరిదైనా-చేసేది చేయించేది భగవంతుడేనని మరచిపోవద్దు,అహం కారాన్ని వదలి-కాస్తంత అన్నదానం చేయడంవలన అన్నీ శుభాలే జరుగును.

295. 'యద్భావం తద్భవతి' ఎవ్వరి భావాలనుబట్టివారి వారికి ఫలితాలు సమ కూరుతాయి

296. నాకు డబ్బులక్కరలేదు, ఇంట్లో వాళ్ళ కిచ్చుకోవచ్చును, ఊహించని విధంగా పని జరుగుతుంది. ప్రయాణం పడుతుంది.

297. "సర్వం సాయీ అర్పణ మస్తు" అని సమర్పించి సర్వస్వ శరణాగతి చేసినట్లయితే అన్ని చక్కబడతాయి.

298. 'ముఖంచూసి మాటాడే లోకం-పిర్రచూసి పీటేసే లోకం' అందితే జుట్టు అందరక పోతే కాళ్ళు అయినా తప్పదు. కదా! శ్రీసాయిస్మరణం చేస్తు వుండండి.

299. గురుస్మరణం గురుదీవెన అవసరం. అంచెలంచెలుగా అతి త్వరలోనే పని పూర్తవుతుంది.

300. కష్టకాలములో దైవాని కేమి మొక్కుకున్నామో-దానిని సుఖాలలో మరచి పోతాము. ఆ మొక్కు తీరిస్తే ఇప్పుడున్న సగం కష్టాలు తీరిపోతాయి.

301. చెడ్డను వదలనిదే మంచి రాణించదు శ్రీసాయీ స్మరణం అవశ్యకర్తవ్యం.

302. మనోభావాలను బట్టే అనుభవాలు కలుగుతాయి. శ్రీసాయి అనుమతి లేనిదే ఏదీ జరగదు, ఆయనను ప్రార్థించడమే కర్తవ్యం.

303. ఐశ్వర్యమున్నంత మాత్రాన అన్ని పనులూ జరగవు, తగిన అంగబలం, అనురాగంకూడా కావాలి. సాయిస్మరణ శ్రేయస్సునిస్తుంది.

304. అన్నదానం చేయడంవలన అనుకున్న పనులు జరుగుతాయి. శుభ స్వప్నాలూ-మిత్ర సహాయమూ సంభవిస్తాయి.

305. నేనే జగన్నాటక సూత్రాధారిని నన్ను(శ్రీసాయిని)స్మరించడమే తరుణోపాయం.

306. నడివయసుకు -సర్వము సిద్ధిస్తాయి.

307. అనుకోని అద్భుతాలు జరుగుతూ,అనుక్షణం ఆశ్చర్యంలో ముంచెత్తు తూం టాయి. శ్రీసాయిని ధ్యానిస్తూండడంవలన త్వరలోనే ధనలాభం కలుగుతుంది.

308. ఓటమి నంగికరించే సమయములో గెలుపు తనకు తానుగా వస్తుంది శ్రీసాయిని ధ్యానిస్తునే వుండాలి.

309. తక్షణమే శ్రీసాయి ఆరాధన చేసినట్లయితే సమస్తమూ సమకూరుతాయి, కలలో సూచించబడిన మార్గాలలోనే పయనించడం మేలు.

310. ప్రస్తుతం శ్రీబాబాకు ఒక కొబ్బరికాయను సమర్పించితే-ఒక సంవత్సరం నాటికి పని ఒక కొలిక్కి వస్తుంది, పని పూర్తి కాగానే శ్రీ సాయి పేరున 500 రూ॥లు దానం చేయాల్సివుంటుంది.

311. శిరిడీ వెళ్ళి శ్రీసాయిబాబాను దర్శించడం వలన సమస్త కష్టనష్టాలూ తొలగుతాయి.

312. మనమేమైనా చేయగలిగితే -ఇతరులకు ఉపకారము మాత్రమే చేయాలి. అలా ప్రవర్తిస్తే అంతా బాగానే వుంటుంది కాదా.

313. ఇంతలో తేలే విషయం కాదు.

314. శ్రీ సాయిస్మరణం చేస్తూండండి ప్రయాణం నుంచి మరలివచ్చాక-పరిస్థితులవే చక్కబడతాయి.

315. అన్నింటికీ భగవంతుడే వున్నాడు ఆయనను సేవించడ మొక్కటే మార్గము.

316. ప్రపంచంలో రెండురకాల వస్తువులున్నాయి. ప్రస్తుతం కష్టం అనిపించినా చివరిలో మేలుచేసేది ఒకరకం,కేవలం యిప్పుడు సంతోషపెట్టి తరువాత యెటో తీసుకపోయేది రెండవరకం. ఏది కావాలో నిర్ణయించుకొని నడవండి.

317. శ్రీసాయిబాబా పేరున అన్నదానం చేయడంవలన శుభమవుతుంది.

318. శ్రీసాయిని పూజించి, ఆయన పేరున భజన కేర్పాటు చేయడంవలన బాధలు తొలగిపోతాయి.

319. నెలరోజుపాటు శ్రీసాయినామస్మరణచేస్తే తలచిన పనులు జరుగు తాయి.

320. పరిశుద్ధమైన బుద్ధిమాత్రమే వివేక వైరాగ్యాలవైపు సాగుతుంది బుద్ధి పావనమయ్యే వరకూ శ్రీసాయినామస్మరణమే సుగమమైన మార్గం.

321. దైవంపట్ల పూర్తి విశ్వాసముచే మనస్సును స్థిరము పరచుకుంటే అన్నీ చక్కబడతాయి.

322. శ్రీసాయి ధ్యానం చేస్తుండాలి ఒక ఉత్తరము వస్తుంది. ఆకలితో వున్న వాళ్ళకి అన్నం పెట్టడమువలన అంతా బాగుంటుంది.

323. ఇన్నిన్ని అనుమానాలూ సందేహాలూ వున్న వాళ్ళనిదేవుడే కాపాడాలి, ఆయనను నిత్యము స్మరించడమే తగిన మార్గం.

324. శ్రీసాయిని విశ్వసించి,సహనముతో వున్నట్లయితే యే భయము వుండదు.

325. శ్రీసాయిస్మరణ చేస్తు దుఃఖానికి మూలమేమిటో తెలుసుకో-నీశక్తి సామర్ధ్యాలని ప్రపంచం గుర్తించే సమయం చేరువయ్యింది శుభం భవతు.

326. సర్వస్వరూపుడైన శ్రీసాయి మాత్రమే ఏదోవోకరూపములో పనిని పూర్తి చేయించగలడు,గుర్తించ తలచుకుంటే-శ్రీసాయిధ్యానంలో లీనంకావాలి.

327. ఖరారైన విశ్వాసం లేకపోతే ఖర్చేతప్ప ప్రయోజనము స్వల్పముగానే వుంటుంది శ్రీసాయినాధుని పూజించడంచేత సరియైన అవగాహన సంధిల్లుతుంది.

328. మనస్ఫూర్తిగా శ్రీసాయినే నమ్మినవాళ్ళని ఆయన నేనాడు విడిచిపెట్టాడు.

329. తీర్థయాత్రలూ తిరునాళ్లూ తరువాత చూచుకోవచ్చు. ఇంట్లోవుండడమే మంచిది ఇంటి దగ్గరవుంటూ కొన్నాళ్ళపాటు 'ఎక్కడకూ' వెళ్ళకపోవడం ఇంకామంచిది.

330. కుక్కలకీ, పిల్లులుకి అన్నం పెడుతూవుంటే -అధికలాభం, సమస్యలకు సమాధానం లభిస్తాయి.

331. సందేహాలతో సతమతమవుతూన్నంతకాలం పనులు చక్కబడవు, శ్రీ సాయినాధుని పట్ల అఖండిత విశ్వాసంతో వుండి, ఆయననే ధ్యానిస్తూన్నట్లయితే సమస్తమూ సర్దుబాటవుతుంది.

332. వ్యక్తిగత పక్షపాతాలనూ, లాభాలాభభేదభావాలనూ వదిలిపెట్టి శ్రీసాయి యందలి నమ్మకముతో నిరీక్షించు శ్రీసాయిలీలలు సామాన్యబుద్ధికి చాలా అతీతంగా వుంటాయని విస్మరించవద్దు.

333. మనసు కోతిలాంటిది క్రొత్తది కనపడగానే దూకుతుంది. తద్వారా మతి చాంచల్యమే తప్ప స్తిమితం నిశితబుద్ధి యేర్పడవు, శ్రీసాయిని ధ్యానిస్తు నిర్మలముగా వుండేందుకు ప్రయత్నిస్తే శుభం జరుగుతుంది.

334. శ్రీసాయిపరంగా శివారాధనగాని, రుద్రాభిషేకంగాని చేయడం మంచిది పొరుగూరి మనిషివలన పని జరుగుతుంది. నిద్రపట్టకపోతే, ఊదీ ధరించి సాయిని స్మరిస్తు పడుకోవడం ఉత్తమం.

335. ఇక్కడ డబ్బులు అక్కడ చెల్లవు, విదేశీ మారకద్రవ్యం లాంటిది కావాలి ఉన్న డబ్బును పుణ్యంగా మార్చుకోవాలి, అహంకారాన్ని అవతలకు పెట్టి శ్రీసాయిని శరణుకోరు.

336. స్త్రీ వాంఛనూ, కోరికనూ, కోపాన్నీ తగ్గించుకొని సాధ్యమైనంతలోనైనా పరోపకారం చేస్తుండడంవలన మేలు జరుగుతుంది.

337. అభిప్రాయ భేదాలంతరిస్తాయి. అందరూ కలిసి ఆనందంగా పండుగ చేసుకుంటారు.

338. శ్రీసాయి స్మరణ విడవకుండా చేస్తే ప్రభుత్వ గౌరవం, సోదర సహాయం కలుగుతాయి. సర్వదా దైవానుగ్రహం తోడవుతాయి.

339. శ్రీసాయిబాబా యొక్క అండదండలున్నవి. సందేహములు వదిలి సన్మార్గముతో ముందడుగు వేయవచ్చును.

340. ఇంతమంచిరోజు మళ్ళీ రాకపోవచ్చు అదృష్టాన్ని యెవ్వరూ తప్పించలేరు.

341. శ్రీసాయికృపవలన వొకఅపరిచిత వ్యక్తి జోక్యముతో మీపని ఆశ్చర్యంగా పూర్తి అవుతుంది.

342. ఎవరి వాటాలు వాళ్ళకి పంచిన తర్వాతనే స్వంతవిషయం చూసుకోవాలి లేకుంటే అపహాస్యమూ అపనిందలూ కలుగుతాయి.

343. శ్రీసాయిని నమ్మినవారేనాడు దగాపడరు,ఆయన్నే విశ్వసించి ఆరాధించి స్మరించినవారి సర్వభారాలనూ శ్రీసాయిబాబాయే భరిస్తారు.

344. శ్రీసాయికి కావసినది భక్తి మాత్రమే ఆయన భక్తప్రియుడు భక్తలు బ్ధుడు-భక్తరక్షణావ్యసనుడు డాంబికాలు మాని భక్తిని ప్రకటించు, అన్న దానము చేస్తే మనశ్శాంతి కలిగి అనుకున్న పనులు అవుతాయి.

345. శ్రీసాయి తనయొక్క అనంతశక్తిని భక్తుల సంరక్షణకే వినియోగిస్తారు. ఆ సాయిని శరణుకోరడమే ఏకైక మార్గం.

346. అనవసరమైన అనుమానాలవలన-చేతికి అందిన పని జారిపోతుంది సమయం వచ్చేటప్పుడే చురుకుగా వుండి సత్తా నిరూపించుకోవాలి శ్రీ సాయిని స్మరించుతూండాలి.

347. పదేపదే తప్పుచేయడం లేదా జరిగిపోయిన వాటిగురించి చర్చించు కుంటూ బాధపడటంవలన యేకార్యమూ సమకూరదు. సాయీ ధ్యానం వలన స్వప్నాలలో సరైన పద్ధతులు చూపించబడతాయి.

348. శ్రీసాయిబాబాకు భక్తుల ప్రేమాభిమానాలు తప్పడాబులు, వైభవాలతో పనిలేదు. శ్రీసాయిని విశ్వసించు ఇద్దరు స్నేహితులద్వారా తలచినది జరుగుతుంది.

349. వీరభద్రుని పూజగాని, సంబరంగాని జరిపించడమువలన మేలు జరుగు తుంది సంక్రాంతి వరకూ సహనము మేలు.

350. శ్రీసాయిస్మరణవలన సర్వమూ చక్కబడతాయి. వంచకులతో వ్యవహారం నడిపేటప్పుడు ఓర్పుతోకూడిన తీవ్రత అవసరం సుమా.

351. మనసు నిర్మలంచేసుకొని యథాశక్తి దానధర్మాలు చేయడంవలన-ఇరకాటాల నధిగమించి-ఇచ్ఛాపూర్తిగా పొందుతారు.

352. ఇల్లుమారే శుభోత్సవం సూచించబడుతొంది అర్ధాంతరంగా ఆగిపోయిన పనులు అతి త్వరితంగా పూర్తికానున్నాయి బహుశ-ఒకే రోజులో పని పూర్తిచేసుకోవలసి రావచ్చును విందు భోజనం లభిస్తుంది.

353. పని పూర్తయ్యేకాలం సమీపించింది, మిత్రసహాయము లభిస్తుంది.

354. రాముడు,కృష్ణుడు, సాయిబాబా-వీళ్ళ ముగ్గురూ వేరుకాదని ఒక్కళ్ళేననీ -భావించి"సాయిరాం"అనో "సాయికృష్ణా"అనో"సాయిబాబా"అనో జపి స్తూంటే సర్వం బాగవుతుంది. అశాంతిగావున్నప్పుడు సరయిన ఆలోచన దొరకదు. భారం శ్రీసాయిపైవుంచి నిశ్చింతగా వుండడం మేలు.

355. అబద్ధాలు వినబడగానే ఆశపడవద్దు "అలాగాబోలు"నని, నమ్మినట్లు గానే విని అదొక వినోదంగా తీసుకొని ఊరుకోండి. మనస్ఫూర్తిగా శ్రీసాయిని నమ్మి ఆరాధించితే-మనోవాంఛలు తీరుతాయి.

356. కనకదుర్గ గుడికివెళ్ళి దర్శనము-యథాశక్తి అర్చన చేయడంవలన దూర ప్రాంతాల మనిషి వలన పనితేలికగా అవుతుంది.

357. శ్రీసాయి తనభక్తులకు తగిన శిక్షణనిస్తాడేగాని ఏనాడూ శిక్షవిధించడు అపోహలుమాని శ్రీసాయిచరణాలల నాశ్రయించితే మంచి జరుగుతుంది.

358. వెంటనే శ్రీసాయీబాబాకు 'హల్వా'నివేదించండి శుభమవుతుంది.

359. విఘ్నాలు చుట్టుముట్టబోతున్నాయి. శ్రీసాయినామస్మరణం వలన వాటిని జయించవచ్చును ఎవరో ఒక తోడులేకుండా-ఏకాకిగా ఎక్కడికి వెళ్ళవద్దు.

360. దైవాన్ని విస్మరించి,భక్తప్రవత్తులతో వుంటే అంతా ఆయనే సమకూర్చుస్తారు.

361. చేసిన 'కర్మ'తాలూకు ఫలితం అనుభవించక తప్పదు. దుష్కర్మఫలాలు తప్పిపోయేందుకు సాధుసజ్జన సేవసత్సంగం, శ్రీసాయి ఆరాధనయే చేరువమార్గాలు.

6. లక్ష్మీదేవి నారాధించుము శ్రీసాయిని విశ్వసించుము అహమును విడుపుము బొబ్బరులు దానముచేయుము. స్త్రీలయందు జాగరూకుడవై యుండుము.
7. త్వరగా రుద్రాభిషేకమును,మృత్యుంజయజపమును చేయుము, శ్రీసాయిని ఆశ్రయించుము బాబాపేరున నువ్వులను,నల్లని వస్త్రమును దానమీయుము.
8. శ్రీసాయీ స్మరణమును-సూర్యనమస్కారములనుచేయుము. మేలు చేయును, మనశ్శాంతి లభించును దేనికినీ త్వరపడవలదు ఉలవలు దానమిచ్చి చూడుము.
9. శ్రీబాబాను శరణు వేడుము కందులను దానమీయుము. శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామిని షష్ఠీతిధినాడు కృత్తికా నక్షత్రముయున్న మంగళవారము నాడు-తొమ్మిది పర్యాయము లర్చించుము శత్రువులు తొలగిపోయెదరు జయమగును.
10. తొందరపడవలదు. దుఃఖములు క్రమముగా దూరమగును ఆపదలు తొలగును వ్యాధికుదురును.
11. ఫలాపేక్షారహితముగా పనిచేసినచో శ్రీసాయిబాబా సహాయముండును.
12. శ్రీసాయి దయగలదు, చింతింపవలదు ఇరువురు మిత్రుల తోడ్పాటు వలన పనులగును.
13. ప్రేమవలన లోపాలను అధిగమించవచ్చును. స్నేహితుల సహాయంతో సఫలత లభిస్తుంది. విజయం చేరువలోనే వుంది.
14. జాగరూకుడవై వుండకపోతే చేతికందినది జారిపోతుంది. ఎవరిది వారికిచ్చి వేయకపోతే కష్టములపాలవుతావు. శ్రీసాయిని స్మరింపుము.
15. వంశ పరంపరగానూ,నీకు నీవు స్వయముగానూ కూడా భాగ్యవంతులే శ్రీసాయిసేవయందుండుము కష్టములన్నింటిని ఆయనే ఒడ్డును తేర్చును.
16. నీకంటే అదృష్టవంతుడు మరొకడుండదు.
17. తప్పు చిన్నదే అయినా వెంటనే క్షమాపణ కోరడం సంస్కారము తద్వారా మనశ్శాంతి కలుగుతుంది శ్రీసాయికి టెంకాయను సమర్పించుము.
18. శ్రీసాయినాధుని స్మరించుట విడువకుము మనశ్శాంతి కలుగును సంఘములో గుర్తించబడెదవు.

19. శ్రీసాయీ ధ్యానమువలన-ఆనందం పొందుతావు.
20. దురభిమానములు వదులుము శ్రీసాయికి టెంకాయను సమర్పించుము, మనశ్శాంతి కలుగును.
21. ఎవరో నిన్ను పదేపదే తలచుకుంటున్నారు. శ్రీసాయికి కొబ్బరికాయలు సమర్పించుము బంధువులసాయము కలుగును.
22. పని పూర్తియగును మనశ్శాంతి లభించును.
23. శ్రీసాయిని ఆరాధించుము నీమార్గము మరింత అనుకూలమవు తుంది.
24. రాజ (ప్రభుత్వ)గౌరవముకలదు బంధు బలగము సహకరించును. శ్రీసాయిని ప్రార్ధింపుము.
25. బంధాబలమున్నది ప్రయాణం చేయుము అనుకొనిన పనులు మార్పులు లేకుండా అనుకొనినట్లుగా చేయుము.
26. శ్రీసాయినాధుని దయవలన చిట్టచివరి సమయంలో చిరకాలమిత్రుని జోక్యంతో గెలుపునందెదవు.
27. శ్రీసాయిదయచే ఆరు సంవత్సరముల దుఃఖం నశిస్తుంది. రోగవిముక్తి కలుగుతుంది. శ్రీసాయీచరణముల చెంత చిలుమును-తంబాకును సమర్పించుము.
28. విచారమును వదిలిపెట్టి-భగవంతునిపై నమ్మకమునుంచి ఓర్పుతో నుండుము.
29. నీవు నిమిత్తమాత్రుడవేగాని సర్వమునూ దైవమే జరుపును కానుకలందును. సకలమునూ చక్కబడును.
30. నిష్కల్మషమైన మనసుతో-సర్వులనూ ప్రేమించినచో మీ పనులు వాటికవియే జరుగును.
31. ఈప్రపంచము నందెవ్వరునూ సర్వసంపన్నులు కారని గుర్తుంచుకొనుము శ్రీసాయినాధుని చరణము లాశ్రయించి సేవించినచో సర్వమునూ లభించును.
32. వాదోపదవాదములు వలదు. గురువునందు విశ్వాసముంచుము, అన్నియు చక్కబడును.
33. ఎటువంటి అసంభవ కార్యములైనను-సద్గురుని ఆశీస్సులచే సంభవము లగును.
34. యోగ్యుల సలహానుసరించవలెను, క్రొత్త ఉద్యోగసూచనలున్నవి.

362. శ్రీసాయిన విస్మరించవద్దు ప్రతి చిన్న విషయానికి అనుమానాలు పెంచుకొని ఆరాటపడవద్దు. శ్రీసాయిధ్యానం చేస్తుంటే-మేలవుతుంది.

363. చాలామందిని కలవాల్సివుంది క్రమానుకూలంగా పరిస్థితులు చక్కబడి మనోభీష్టం నెరవేరుతుంది.

364. బిడ్డల మంచిచెడులపట్ల తల్లికేలాటి దృష్టి వుంటుందో భక్తుల మంచి చెడులపట్ల శ్రీబాబాకు కూడా అదే దృష్టి వుంటుంది. కలిగినదానితో తృప్తిపడకపోతే కష్టాలు కొని తెచ్చుకోవలసి వస్తుంది.

365. హరికధలు,పురాణపఠనాలు,ధర్మశాస్త్ర చర్చలు ఇత్యాదులలో పాల్గొంటువుంటే మనోగతసందేహములకు సమాధానాలు అవే లభిస్తాయి.

366. విశాలహృదయాలూ, లోకం తెలిసినవాళ్లూ సమయానుకూలంగా పనిని చక్కబరుచుకో గల్గివుండీ కూడా ఎందుకు ఝుంఝూటం? ఒకరిని దగ్గరగా తోడుంచుకుని, బయట త్రిప్పటం మేలు.

367. గురువూ, దైవమూ లేకపోతే ఇలాగే వుంటుంది. దురభిమానాన్ని వదలి శ్రీసాయికి టెంకాయను సమర్పించి ధ్యానం చేయాలి.

368. స్మరిస్తే చేరువ విస్మరిస్తే దూరమూ అవుతాడు శ్రీసాయి-సాయిని అభిషేకించితే సర్వం చక్కబడుతుంది.

369. అదృష్టవంతులు,దైవకృపతోడైతే మరింత మేలు శ్రీసాయిని స్మరించండి.

370. పొరుగూరు ప్రయాణ సూచనలున్నాలు.

371. ఎంతదాచినా విషయం దాగదు ఆదివారం మధ్యాహ్నానికి అమీతుమీ తేలుతుంది.

372. చిత్తశుద్ధి లేనిదే,శాంతి,శాంతి లేనిదే సత్ప్రవత్తనా కలగవు. సాయిని ధ్యానించు.

373. చేసినతప్పుకు చెంపలు వేసుకొని శ్రీసాయిని శరణుకోరు,పంచభక్ష్య పరమాన్నాలతో భోజనం నివేదించితే కోరుకున్న వస్తువు వెంటనే దొరుకు తుంది.

374. కర్తవ్యాలూ, కాంక్షలూ వుంటే సుఖంలేదు ముందువాటిని అధిగమించు.

375. నకిలీ విషయాలలో పడవద్దు తెలియకపోతే పెద్దలనడిగి తెలుసుకోవాలి శ్రీసాయిస్మరణ మానవద్దు.

376. శ్రీసాయిధ్యానం చేస్తుంటే కలతలు తొలగుతాయి.

377. శ్రీసాయిని విస్మరించడం వలననే ఈ యిబ్బంది వచ్చింది, శరణుకోరి సాయిని ధ్యానిస్తుంటే మిత్రసహాయంతో పని జరుగుతుంది.

378. శ్రీసాయిపేరున చిత్తశుద్ధితో 25రూ॥లు దానంచేసి జరగబోయేది చూడు.

379. దూరతీరాలకు వెళ్ళనక్కరలేదు శ్రీసాయిని విశ్వసించి ఆరాధిస్తుంటే కష్టాలు కడతేరతాయి అపమృత్యువు తొలగుతుంది.

380 ముందు సంసారం సంగతి చూసుకోవడం మేలు.

381. అన్నదానం చేయడంవలన లాభం కలుగుతుంది.

382. శ్రీసాయిస్మరణంవలన-పూర్వజన్మ పుణ్యఫలం సిద్ధించి జయమవుతుంది.

383. ఇతరులపై ఆధారపడకుండా స్వయంగా కృషిచేస్తే మేలవుతుంది.

384. పూర్వజన్మ పుణ్యంవలననే మేలుజరిగిందని గుర్తించి గర్వపడడం మానేయాలి.

385. అవతలివారిని అపార్థం చేసుకోవద్దు సద్భావంతో ప్రవర్తిస్తు సాయీ స్మరణం చేస్తుండడం వలననే సఫలత కలుగుతుంది.

386. భగవంతుని పాదాలవద్ద తననితాను సమర్పించుకుంటే అన్ని కష్టాలూ తీరిపోతాయి.

387. గాలిమేడలు కట్టడంమాని వాస్తవంలోకిరా, స్వార్థంవదలి-సాయిని ధ్యానించితే అంతా-బాగుంటుంది.

388. గుర్తించగలగడం తేలికకాదు శ్రీసాయి స్మరణతో ప్రయత్నించు.

389. చాలా శ్రద్ధగా చేయగలిగితే పనికి ఒప్పుకోవాలి లేకుంటే వద్దు-ఎవరిపని వాళ్ళకి అప్పగించకపోతే నష్టపడతారు.

390. శ్రీసాయిని ధ్యానంచేయాలి స్వపరభేదాలు వదలాలి.

391. శ్రీసాయిని పూజించి, భజన నేర్పాటుచేస్తే - సర్వం శుభమవుతుంది.

392. సంసారం గురించి సతమతమా? శ్రీసాయి నిన్ను వేరుగా నియమింపబోతున్నారు, ప్రయాణాలు తగలవచ్చు.

393. సిగ్గెందుకు? మనస్సులో మాట శ్రీసాయికి తెలుసు నీ పని నువ్వు మనసారా చెయ్యి నేనున్నానుగా !

394. గమ్యాన్ని యేర్పరచుకొని ప్రయాణించు, లేదా బాధపడం మానేయి.

395. తడికెళ్ళ వెనుక ప్రేమ సాయికే తెలుసు విశ్వాసం విడువకుండా 24 గంటలలో జరగబోయేది చూడు.

396. మమతకన్నా - సమత చాలా ప్రధానం.

397. సహనం వహిస్తే ఇల్లు చేరువవుతుంది.

398. తల్లిగారి పుణ్యఫలం వలన - ఈ పని పూర్తివుతుంది.

399. శ్రీసాయిని స్మరించి 10 రూ॥లు దానం చేస్తే మిత్రసహాయం కార్యజయం కలుగుతాయి.

400. విద్యాసిద్ది విద్యవలన సిద్ధికూడా వున్నాయి, ఎవరిదివాళ్ళకి అందుతుంది.

401. పరులకు అపకారం చేయడం మానేస్తే మనకు ఉపకారం జరుగుతుంది. పనులు మెల్లగా జరుగుతాయి కడుపులో వ్యాధి తొలగుతుంది.

402. జ్వరం తగ్గుతుంది, ఆశ్చర్యకరమైన సంఘటనలు జరిగి మనశ్శాంతి కలుగుతుంది భూ - వనసంబంధిత విషయాలు నెరవేరుతాయి.

403. చాలానాళ్ళుగా కనబడని వస్తువు హఠాత్తుగా కనిపిస్తుంది,ఆదివారం మేలవుతుందిపట్టిసీమ-వీరభద్రుడినిగాని,శ్రీశైలం-శివుణ్ణిగాని,దాక్షారామ-భీమేశ్వరుడినిగాని దర్శించడమంచిది,సాధ్యంకానివాళ్ళు ఇంటోనే వీరభద్రుని పూజిస్తే సర్వం శుభం అవుతుంది. తోటలూ, భూములూవలన లాభం కలుగుతుంది.

404. శ్రీసాయిబాబాను పరీక్షించాలనుకుంటే ఫలితాన్ని అనుభవించక తప్పదు, విశ్వాసముంచి ఆరాధిస్తే విచిత్రాలేమి జరుగుతాయో చూడు.

405. సద్గుణులవలన-వేలాది జనులనుంచి యోగ్యుడిగాఎంపిక జరుగుతుంది చింతలు చితికిపోతాయి.

406. శ్రీసాయి స్మరణ చేస్తుండడంవలన పరిస్థితులు మెరుగుపడతాయి దుఃఖం దూరమవుతుంది.

407. ఇన్నాళ్ళకు గుర్తువచ్చాడా యీ ఫకీరు పరవాలేదు. నన్నే ధ్యానం చేస్తుంటే మనఃకామనలు తీరుతాయి.

408. శ్రీసాయిపై విశ్వాసముంచితే, డబ్బుఖర్చు అయినా మానమర్యాదలు దక్కుతాయి. సంజాయిషీలతో అలసట కలిగినా-ఎవరు నమ్మకస్తులో, ఎవరు దగాకోరులో తెలిపోతారు.

409. మనసుకు ఊరటకలుగుతుంది, బంధుమిత్రుల సమాగమాలు, క్రొత్త ఒప్పందాలు, పుత్రలబ్ది.

410. చట్టబద్దాలైన పత్రాల విషయంలో జాప్యం పెరుగుతుంది. కారణం వెదకి-అ ఇబ్బందిని అధిగమిస్తే తక్కిన పనులన్నీ సునాయాసంగా పూర్తివుతాయి.

411. ఎవరిగురించి వాళ్ల ఆలోచించుకుంటేనే బాగుంటుంది. ఇలాంటి ప్రశ్నలతో నలుగురి నోళ్ళలోనూపడడం తప్పుతుంది లేదా శ్రీసాయిని ఏకాంతంలో సేవించు.

412. నేటినుంచే 14 రోజులపాటు అన్నదానం చేస్తే అదృష్టం స్థిరపడుతుంది.

413. అధికారులకో,ఆదిదేవుడికో-దాసోహం చేయనిదే పనులు జరుగు తాయా?అయినా భయంలేదు మంచిపేరు లభిస్తుంది త్వరలోనే సంబరం జరగబోతోంది.

414. చట్టప్రకారం ప్రవర్తించడమే శ్రేయస్సు తప్పితేకీడు.

415. బుద్దిలో ఏపాటి లోపమున్నా-సాధన నిష్ప్రయోజనమవుతుంది. శ్రీసాయి మహిమలెంత గాఢమైనవో త్వరలోనే తెలుస్తుంది.

416. దైవాన్నో, గురువునో, శ్రీసాయినో-నిత్యం ధ్యానం చేయడంవలన-అనేక వికటపుటాలోచనలు నశించి విశ్రాంతి కలుగుతుంది అప్పుడు పని అవుతుంది.

417. భేషజాలు మాని, అందర్నీ ప్రేమిస్తుంటే పనులవుతాయి, శ్రీసాయి ధ్యానంవలన సత్ఫలితాలు నిన్ను వెతుక్కుంటూ వస్తాయి.

418. శ్రీసాయి అనుగ్రహించిన వాటిని భద్రపరచుకుంటె ముందుముందు చాలా ఉపయోగిస్తాయి. ప్రస్తుతం సాయిధ్యానంలో లీనమైతే కీడు తొలగుతుంది.

419. శ్రీసాయిని స్మరిస్తుంటే - ప్రతిపనిలోనూ ఆయన సహాయం లభిస్తుంది, త్వరలోని సత్కార్యం జరుగుతుంది.

420. సాయితో దాగుడుమూతలాడవద్దు వెంటనే శ్రీదత్తాత్రేయుల దర్శనం చేయడంవలన మేలుజరుగుతుంది.

421. శ్రీసాయిసర్వజ్ఞుడని తెలుసుకో,మొండితనం వదలి శ్రీసాయిని స్మరించుతూ-అన్నదానం చేస్తే-సమయానుకూలంగా అన్ని సర్దు బాటవు తాయి.

422. భక్తులనుండి ప్రేమతప్ప శ్రీబాబాకు మరేమి అక్కరలేదు,మిధ్యా ప్రచారా లను నమ్మవద్దు.

423. శ్రీసాయిపేరున 150 రూ॥లు సమర్పించండి, పని జరిగిందనే కబురందుతుంది.

424. ఎంతత్వరగానూ,ఎక్కువగానూ,మంచినీటిని దానం చేయగలిగితే అంత త్వరగానూ, అధికలాభం ఆనందం.

425. స్వప్నాంలో శివసాక్షాత్కారమయ్యే సూచనలున్నా ఆ ఆజ్ఞను జారీచేస్తున్న ఆనందం కలుగుతుంది.

426. అనుమానాలున్నంతవరకూ-అపార్థాలే తప్పయితర ప్రయోజనం వుండదు. శ్రీసాయీస్మరణంవలన చిత్తశాంతి-మంచి ఆలోచనలూ కలుగుతాయి.

427. శ్రీసాయిని ధ్యానించు రెండు సంవత్సరాలక్రితం విషయం గుర్తుచేసుకో.

428. సాధురూపంలో శ్రీసాయి దర్శనమవుతుంది కోరిక తీరుతుంది.

429. శ్రీసాయి ఛాయాచిత్రాన్ని పూజించడంవలన-పని మనసుకు నచ్చేలా అవుతుంది.
430. తెల్లారితే తేలికపడుతుంది నెల్లాళ్ళలో మబ్బువిడుతుంది.
431. తాహతుకుతగ్గట్లు దానంచేస్తే - పరిస్థితులన్నీ చక్కబడతాయి.
432. శ్రీసాయి స్మరణంవలన-అనుకోని రీతిలో పని పూర్తయి-గౌరవం, మనశ్శాంతి కలుగుతాయి.
433. నీలాంటివాళ్ళు ప్రశ్నించడమే అరుదు. ఇలాటి ప్రశ్నలకు శ్రీసాయిబాబా జవాబీయడం ఇంకా అరుదు.
434. సందేహాలతో క్రిందమీదులవవద్దు, విశ్వాసంతో శ్రీసాయిని ధ్యానిస్తే - ఆయనే సమాధానపరుస్తారు.
435. శ్రీసాయిబాబా సచ్చరిత్రము(చిన్నది)కాని,శ్రీసాయిలీలామృతము(పెద్దది) గానీ పారాయణ చేసినట్లయితే మనోవాంఛితాలు నెరవెరు తాయి.
436. మనసులో ఒకటి, పైకి ఒకటిగావుంటే -శ్రీసాయి కనిపెట్టలేడనుకోవద్దు శ్రీసాయిధ్యానంలో లీనమైతే-మనోవాక్కాయకర్మ లేకీకరింప బడతాయి.
437. శ్రీసాయిని స్మరిస్తువుంటే - ప్రాణగండం తప్పి క్షేమమవుతుంది.
438. మళ్ళీ మళ్ళీ కృషి చేయాలి విసుగూ, విరక్తి కలగకుండా వుండేందుకు శ్రీసాయిని స్మరిస్తూండాలి.
439. సత్పురుష సాంగత్యం,ఆత్మసుఖం,చేసిన తప్పులకు పశ్చాత్తాపం కలుగుతాయి. అన్నదానం చేయడంవలన శ్రీసాయి కృపకలిగి ఆనందం లభిస్తుంది.
440. తోటివారికేమైన పెట్టేగుణముందా? పరిక్షించుకుని చూడు నీ ప్రశ్న మారుతుంది, అప్పుడు అడుగు.
441. అసత్యాన్ని - సత్యమని నమ్మితే ఆపదలు తప్పవు శ్రీసాయిని విశ్వసించి -సహనముతో వుంటే సరైన దారి తెలుస్తుంది.
442. ఏదీ మనచేతులలో లేదని గుర్తించి-సాయిని స్మరించు.
443. కలుసుకుంటారు - కలత తీరుతుంది.
444. శ్రీబాబాదయా మీ స్వయంకృషి వలన మేలవుతుంది.
445. అన్నీ నేనే (శ్రీసాయిబాబాయే) చేస్తున్నాడు.
446. మ్రొక్కులు తీర్చుకుంటే ఇక్కట్లు తీరుతాయి.

447. సరైన పథకం వెయ్యాలి, రామనామజపంవలన సజ్జన సాంగత్యం కలుగుతుంది, శుభకార్యాలవుతాయి.
448. శ్రీసాయిని స్మరిస్తు - రేపే పని ప్రారంభించు కలలే నిదర్శనం.
449. అన్నీ తెలుసు, అన్నదానం చెయ్యి.
450. జిహ్వకోరుచి, పుర్రెకోబుద్ధి, నీదారిన నువ్వు సాయిస్మరణం చేస్తువుండు.
451. పెద్దకష్టమే! శ్రీసాయిని ఎంతగా సేవిస్తే-అంత తేలికగా బయటపడతావు
452. సరియైన దారినెంచుకొని చక్కటి శిక్షణ పొందు.
453. స్త్రీ పురుష భేదం లేకుండా - పెద్దలను గౌరవించు కలలో చెప్పబడిన మార్గాలలో పయనిస్తే - శుభం.
454. గతంలో తెలివి తక్కువ పనులకి - వాళ్ళద్దరూ తలలూపుతారు నువ్వు మాత్రం తలవంచకు సుమా!
455. అదృష్టవంతులు - ఆనందం చేరువలోనే వుంది.
456. కారణం లేకుండా ఏదీజరగదు,వృథాఆలోచనలు మాని సాయిస్మరణం చేయి.
457. ఓర్పు విశ్వాసమూ వుంచితే - మంచిది జరుగుతుంది.
458. శ్రీసాయీ స్మరణవలన కోరికలు తీరుతాయి.
459. కష్టకాలం అధికారులో గురువో చెప్పినది తూ,చ తప్పకుండా ఆచరిస్తే -పెద్ద ప్రమాదంనుండి బైటపడగలరు,అష్టాచెమ్మా ఆడడంమాని మనస్పూర్తిగా శ్రీసాయిని ధ్యానించండి.
460. తండ్రిగారి పద్ధతిలో నడిస్తేనే - తరించగలవు.
461. శ్రీసాయిస్మరణం-అన్నదానాలు వలన నలుగు రైదుగురు స్త్రీల సహాయము తద్వారా కార్యాసిద్ధి కలుగుతాయి.
462. ఒకరినొకరు దగా చేసుకోవడం మంచిదికాదు.
463. సంప్రదాయం ప్రకారం నడవడం మేలు,చిత్రాగమం నవగ్రహానుకూలత.
464. ఆకలితో ఉన్నవాళ్ళకి అన్నదానం చేస్తువుండు.
465. మూడురోజులు సాయీ స్మరణ చేస్తువుంటే సందేహాలు సమసిపోతాయి.
466. ప్రజలు విపరీతార్థాలు తీసినా-నీ కృషి మాత్రం గొప్పది దానికి త్వరలోనే లాభం కలుగుతుంది.

467. దైవాన్నీనమ్మి శరణాగతిచేసి స్మరించితే-నేటినుంచి దైవలీలలు తెలుస్తాయి.

468. దొంగతనానికి ఒడిగట్టాడు - గనుకనే నోరు విప్పలేదు.

469. వక్రమార్గాలను వదిలిపెట్టి సాయీస్మరణ చేయడంవలన సక్రమ మార్గం స్ఫురిస్తుంది.

470. సూర్యగ్రహణం కానిది భ్రమలు వదిలి-శిరిడి-ద్వారకామాయి (మసీదు) దర్శించితే శుభమవుతుంది.

471. త్రికరణాలా సాయినేనమ్మి జపిస్తూకూర్చో-ఎక్కడికి తిరగనక్కరలేదు,కుదుట పడి,మంచి ఆలోచనలు వచ్చాక చూచుకోవచ్చు 15 రూ॥లు దానంచేయి.

472. శ్రీసాయిని జపించేవారికి కావలసినదానికి పదిరెట్లు ఎక్కువే వస్తుంది.

473. చరాచర జగత్తంతా శ్రీసాయీ మయమని తెలుసుకొనే ప్రవర్తించు.

474. ప్రయోణమో, ప్రారంభమో-చేరువలోనే ఫలం కనిపిస్తుంది.

475. శ్రీసాయిని స్మరిస్తూ రేపటిపని నిప్పుడే చేస్తే మేలు.

476. శ్రీసాయీ ఫకీరునే మాయవదలలేదు, సంసారులనగా ఎంత? దిగు లొద్దు చివరి ఘడియలలో మిత్రలబ్ధి కార్యసఫలత.

477. దురభిమానాన్ని వదలి శ్రీసాయిని ధ్యానించు.

478. సర్వత్రావున్న సాయిని సేవించలేవా? సరే అనుకున్నదేదో శిరిడివెళ్ళి అక్కడే అర్పించు కోరిక తీరుతుంది.

479. నిత్యం సాయీస్మరణంవలన సర్వం సానుకూలమవుతుంది.

480. ఉద్యోగములో మార్పువుంది,అది జరిగేదాకానైనా శ్రీసాయిని సేవించడంమేలు.

481. సాయీస్మరణ + అన్నదానం + కష్టనివారణ = ఇష్టాపూర్తి.

482. అందరికి అన్ని సాధ్యంకావు ఇష్టదైవాన్ని జపించు తూండండి.

483. పరుల కలిమికి అసూయపడవద్దు అదృష్టం పట్టబోతూవుంది సాయిని స్మరించుతూండు.

484. కూడు,గూడు,గుడ్డా-తప్ప తక్కినదంతా వృధాఖర్చే? అన్నదానం చేస్తే మేలు.

485. శ్రీసాయీ ఆరాధన, జపమువల్ల మేలవుతుంది.

486. లోపంమాని ప్రేమించు శ్రీసాయి సహాయముంటుంది.

487. సద్గురు కృపకు సాధ్యం కానిది లేదు. అసాధ్యమైన సర్వభీష్టములూ కూడా తీరుతాయి.

488. మంచిరోజులొస్తున్నాయి,మౌనంపాటించు విందుభోజనాలూ-శిర్డిప్రయాణం.

489. తీర్చాల్సిన దేవతలందరికి మ్రొక్కులు తీరిస్తే-నాకు (శ్రీసాయికి) మ్రొక్కులు తీర్చినంత లాభం.

490. గ్రుడ్డిగా ప్రవర్తించకు సాయీధ్యానంలో సత్యాన్ని తెలుసుకో.

491. మరేం భయంలేదు, సాయిని స్మరించు కుర్రవాడికోసం మనిషిని పంపడం తప్పుకాదు.

492. రెండువారాలపాటు ఇష్టమైన వస్తువుకు దూరంగావుండి శ్రీసాయి స్మరణం చేస్తే యధార్ధమార్గము ఏర్పడుతుంది.

493. పెద్దల దయవలన ఆర్దిక చికాకులు తప్పుతాయి.

494. అందరి మనసులలోనున్నదీ సాయియేనని గుర్తించి స్మరించితే తరిస్తారు.

495. జయాపజయాలు, చావుపుట్టుకలు దైవాదీనాలు చేతనైనంత దైవసేవ ఒక్కటే మార్గం.

496. అహాన్ని వదలి, సాయిని శరణుకోరితే సర్వం సమకూరుతుంది.

497. ఏదో మిషతో మిత్రులు కలిసి - పనిజరుగుతుంది.

498. శ్రీసాయీ స్మరణంవలన బేధాలు నశించి-సన్మార్గం యేర్పాడుతుంది.

499. ఎవరిపని వాళ్ళు చేసుకుపోతారు, మనసు దిటవుచేసుకుని శ్రీసాయిని స్మరిస్తూంటే దుఃఖం దూరమవుతుంది.

500. శ్రీసాయి నీ ఆలోచనలోనే వున్నారు శిరిడీ వెళ్ళు సంతోషమవుతుంది.

501. ఎవరి సమయం వాళ్ళది సమయము వచ్చినప్పుడు కాని శ్రీసాయియే మిటో తెలియదు.

502. కార్యసాధనకు చేరువదారి శ్రీసాయికి కాగడహారతి చేస్తుండడమే.

503. అనవసర ప్రసంగాలూ,వెకిలి మాటలూ,మాని శ్రీసాయీస్మరణ చేయడంవలన-రాబోయే జ్వరం నుంచి త్వరగా కోలుకుంటావు.

504. శ్రీసాయీ సచ్చరిత్రను 6 పారాయణలు చేస్తే అన్నీ సమకూరును.

505. రేపటి ఉదయం, ప్రశ్నించి, శ్రీబాబా అదేశం పాటించు.

506. తప్పు చేయలేదు, చేసిన ఎవరూ ఏమీ అనరు.

507. ధనవంతులకన్నా -పేదవాళ్ళే ఈపనిలో తోడ్పడగలరు.శ్రీసాయి స్మరణతో ఇచ్ఛా పూర్తి.
508. దైవానుగ్రహంవుంది, పనులవుతాయి శ్రీసాయి ధ్యానంచేయడంవలన కీర్తి కూడా కలుగుతుంది.
509. పదార్థ గురువుల్ని వదలి, యదార్ధ గురువు నాశ్రయిస్తే - వారంపది రోజుల్లో పని జరిగి, పేరుకలుగుతుంది.
510. ఇష్టదైవారాధన వలన-ఇంటి సమస్యలు తీరుతాయి ఇల్లాలూ యజమాని మేలు పొందుతారు.
511. చెప్పినమాట వింటానంటే - ఉదయం కాగడహారతి నిచ్చి, సాయంత్రం దాకా సాయిధ్యానం చేసి వచ్చి ప్రశ్నించు.
512. వెంటనే ఫకీరుకొక రూపాయనిమ్ము జరగబోయే మంచి చెడ్డలు చూడు.
513. రామాయణాన్ని 14రోజులు పారాయణచేస్తే మేలు సుముహూర్తాలూ, శుభదినాలూ చూడవద్దు - అసాధారణకార్యం చేయవలసివుంది.
514. స్నేహితులద్వారా శుభవార్తా - అటుపైన చిత్తశాంతి.
515. శ్రీసాయిలీలలు మననం చేసినా - సాయిచరిత్ర పారాయణచేసినా - అన్ని మాంద్యాలూ అంతరించపోతాయి.
516. నటనలువద్దు - యదార్ధం ఉంటేనే శుభమవుతుంది.
517. శ్రీసాయీ ధ్యానంవలన రోగవిముక్తి కలిగి త్వరలోనే పని అవుతుంది.
518. శ్రీసాయి స్మరణవలన - పోయినది లభించి శాంతి కలుగుతుంది.
519. శ్రీసాయి కెవరియందునా పక్షపాతంలేదు,అన్నదానం చేసి అటుపై చూడు.
520. చిరాకుపడకుండా శ్రీసాయీ ధ్యానం చేయడంవలన ఇతరులకు దొరక నిది లభిస్తుంది.
521. ఎదురు చూస్తున్నదీ ఎదురవుతుంది, చైత్రశుద్ధ నవమికి ఘటిల్లుతుంది.
522. పనిలేని మెదడు పిశాచాల కార్ఖానా? వారంరోజులపాటు సాయిని ధ్యానిస్తుంటే చాలా నాళ్ళుగా స్తంభించిన పని- అమలు జరుగుతుంది.
523. ఇటు రసజ్ఞత - అటుసజ్జన సాంగత్యం - చిత్రానుభూతులు.
524. అలుపు తీరుతుంది విశ్రాంతి చేరువలోనే వుంది ఆత్రుత పడవద్దు.

525. అజ్ఞానంలోపడి అపార్థం చేసుకోవద్దు సాయి దయవల్ల సరయిన సంగతి తెలుస్తోంది.
526. నీ చేతులలో ఏమీలేదని గుర్తించి శ్రీసాయిని స్మరించు.
527. చర్చలూ చాదస్తాలూ వద్దు శ్రీసాయిని ధ్యానిస్తు పనిచేస్తే శుభం జరుగుతుంది.
528. శ్రీసాయి పేరున 20రూ॥లు మిఠాయి పంచిపెడితే రోగవిముక్తి, చిత్త శాంతి, లాభం కలుగుతాయి.
529. ప్రమాదవేళక పరమాత్ముడే భక్తులవద్దకువచ్చి కాపాడుతాడు శ్రీసాయిని స్మరించు.
530. ఎవరైతే-సాయిలీలలను, చరిత్రను కీర్తిస్తున్నారో వాళ్ళు శ్రీసాయినుండి -అన్నివైపులా రక్షణను పొందుతున్నారు.
531. ప్రయాణంలో అనుకోకుండా దైవదర్శనం,సత్కీర్తి ఎక్కడో ఒకచోట నలుగురూ కలుస్తారు.
532. శుభకార్యాలవుతాయి 10 రూ॥లు దానం చేయాలి. అనుకున్నపని - మిత్రుని ద్వారా కావచ్చును, సాయిని స్మరించు.
533. అన్నదానం వలన శ్రీసాయి అనుగ్రహ ప్రాప్తి.
534. బూర్లు, పులిహోరలతో, కలిపి అన్నదానం చెయ్యి.
535. శ్రీసాయిస్మరణం,అన్నదానం వల్ల నష్టాలు భర్తీ అవుతాయి, శుభవార్త దక్షిణదిశనుంచి బహుకరింపపడతాయి.
536. డిగ్రీలతో అయ్యేపని కానిది శ్రీసాయిని ఆశ్రయిస్తే మరోవ్యక్తి ద్వారా పని జరుపుతారు.
537. మంచిరోజులు, ఉద్యోగోన్నతి - క్రొత్తయింటికి మార్పు.
538. వ్యవహారం అందరికి ఇష్టమే వాటాలదగ్గరే యుద్ధం.
539. ఎంగిలికూటి కాశపడవద్దు దైవప్రసాదం ఎంగిలికాదు సాయిస్మరణమే వివేకం కలిగిస్తుంది.
540. హోలీపండుగనాడు బాబాపేరున ఒకరికి భోజనం పెట్టు ఇంట్లో ఆడ వాళ్ళు"ఎందుకు? ఏమిటి"అని ఆరాలు తీసినా కారణం మాత్రం చెప్పకు, అలా చేయగలిగితే తలచిన పని తలచినట్లవుతుంది.

541. శ్రీసాయిధ్యానంవల్లనే పని జరుగుతుంది తద్వారా బంధుమిత్రులంతా నీ గురించే చెప్పుకుంటారు.

542. ప్రయాణం, తద్వారా సాధుజన సందర్శనం జరుగుతాయి, ప్రశ్నలు ఉపసంహరింపబడతాయి.

543. శిర్డి దర్శిస్తే వ్యాధులూ, బాధలూ, తొలగుతాయి.

544. గత మూడుసంవత్సరాలుగా నానుతూన్న వ్యవహారంముగుస్తుంది,శుభ కార్యాలూ,నూతనకార్యారంభాలూ ప్రయాణం,లాభం,శ్రావణం యోగకాలం.

545. వాళ్ళందరూ నా దగ్గరకెందుకు? చూపించేదొకటి - చేపించేదొకటి, వివేకంతో ప్రవర్తించడము మంచిది.

546. మూడురోజులపాటు మురిగి మురిగి- పని అవుతుంది.

547. చిత్తశుద్ధితో శ్రీబాబాపేరున 15రూ॥లు దానం చేస్తే మేలవుతుంది. అనుమానిస్తూ అనుమానిస్తు ఆబగాచేస్తే విషమిస్తుంది.

548. భవిష్యత్తు బాగోలేనిమాట నిజమే సాయిని ధ్యానిస్తువుండు బాబాయే దానిని బాగుచేస్తారు.

549. పరిస్థితులు శ్రీసాయికి బాగా తెలుసు తనభక్తుల నాయన మృత్యుదృష్ట్ర లనుంచి కూడా తప్పించ గలిగి వుండగా - ఈ కష్టం ఎంతటిది?

550. దైవమే సర్వాధికారి, ఓటమికి ఓర్పు వహిస్తే అదే గెలుపవుతుంది.

551. గతజ్ఞాపకం, ధర్మకార్యం, దక్షిణదిశయాత్ర, పుత్రలబ్ధి.

552. మన గొప్పతనాన్ని అందరూ మన్నించాలనడం తప్పు. ఎవరిగొప్పవాళ్ళది, అహంవదలి - సాయిని శరణువేడు.

553. శ్రీసాయిస్మరణంవలన ప్రాయశ్చిత్తం జరిగి ప్రయోజనం కలుగుతుంది. వేషం మిగిలివుంటుందిగాని దాని నిమిత్తం శ్రీసాయిపట్ల ప్రేమకావాలి.

554. గొప్పతనాన్ని ప్రక్కకు పెట్టి సాయినే శరణు వేడితే నలుగురి సాయమూ దొరుకుతుంది.

555. ఇప్పుడున్నదే సత్యం ఉత్తరాలూ పత్రాలూ నమ్మవద్దు, ఇటువంటివి కళ్ళారా చూస్తేనేకాని విశ్వసించవద్దు. జూదం (సెక్యూలేషన్)మానెయ్యి.

556. సాయిస్మరణం-పురాణ పఠనాలవలన నాల్గు నెలలలో పని అవుతుంది.

557. తెరిపిలేని గురుస్మరణంవలన ఉదయమే శుభవార్త.

558. శిరిడి వెళ్ళిరా, అన్నీ జరుగుతాయి.

559. విష్ణుపూజ చేయి.

560. జ్వరానికి జడుసుకోవద్దు ఎన్మిదిరోజులలో తగ్గుతుంది.

561. ఎవరైతే సర్వమూ శ్రీసాయికి సమర్పిస్తారోవాళ్ళు ఎటువంటి వాళ్ళయినా సరే బాబా మనుషులే.

562. ప్రయాణం సరే,ఎవరైనా పేదబ్రాహ్మణుడికి 1రూపాయఅయినా యిచ్చి వెళ్ళండి.

563. శ్రీసాయి దయవలన అనేకమంది సహాయం లభిస్తుంది శ్రీరామ దర్శనంతో పని ప్రారంభించు.

564. అన్నదానంవలన శ్రీసాయీ అనుగ్రహం సిద్ధిస్తుంది.

565. ఇతరుల పోటీవలన రెండింతలు లబ్ధి కలుగుతుంది. ధనలాభం, వస్త్ర లాభం వున్నాయి దైవాన్ని విస్మరిస్తే దగా పడతావు.

566. పరులసొమ్ము పాములాంటిది, ఎవరిసొత్తు వారికే అందాలి, శీఘ్రమే సంతానప్రాప్తిరస్తు.

567. మూర్ఖత్వంవదలి పెట్టి సాయిని స్మరిస్తే పని అవుతుంది.

568. ఎవరైనా బొట్టు పెడతామంటే వద్దనవద్దు భేదభావంమాను, అదృష్టం అతి చేరువలోనే వుంది.

569. నన్ను (శ్రీసాయిని) ప్రార్థించినవాళ్ళని రక్షించేందుకు ఏడు సముద్రాలు దాటిఅయినా వెళతాను.

570. బదిలియే కావాలనుకుంటే భగవద్గీత చదువుకుంటూ కూర్చో.

571. సందేహాలన్ని సాయికితెలుసు, నిక్కచ్చిగా నమ్మితే నిఖార్సుగా లాభం కలుగుతుంది.

572. నీశషభిషలిక్కడ పనికిరావు సాయిదయనుబట్టే సర్వమూ జరుగుతుంది.

573. సాయిధ్యానంవలన సర్వదుఃఖాలు సమసిపోతాయి.

574. పక్షపాతబుద్ధివల్లనే ప్రశ్నించాల్సివచ్చినది మొదటి నుంచివున్న ఆ నీచ . భావం తొలగితే మేలవుతుంది.

575. ప్రేమతో "సాయీ"అని ఒక్కసారి పిలిస్తే చాలు-వాళ్ళకోరికలు తీర్చడమే శ్రీసాయి లక్ష్యం.

576. భయములూ,వ్యాధులూ తొలుగుతాయి పసివాళ్ళను చేరదీసి లాలిస్తుంటే పరమానందం కలుగుతుంది.

577. వస్తువులూ, జేబులూ, జాగ్రత్త చోరీ జరుగబోతుంది.

578. నీ ప్రశ్న సంఖ్య ఇదికాదు 114 అదిచూడు.

579. అనుమానపడాల్సి వస్తుందేమో! బాగా ఆలోచించుకో.

580. మంచి ఆలోచనలలోనూ - సత్కార్యాలలోనూ పాల్గొంటూ నిన్ను నువ్వు ఉత్సాహపరచుకోకపోతే - నిస్పృహకులోనైపోతావు, శ్రీసాయిధ్యానం సాయి భక్తుల సాంగత్యం పెంచుకో.

581. ఎవరేది అడిగినాసరే వీలైనంతలో సహాయం చెయ్యి.

582. సేవకు అర్థం బాహ్యకర్మలేకాదు. అంతర్భావనకూడా వుండాలి, శ్రీబాబాకు భక్తియే ప్రధానం భక్తి చూపితే బాధలు తొలగించుతారు.

583. పండుగరోజులలో శ్రీబాబాపేరున భోజనము దానము చేసి -జరగబోయే చమత్కారాన్ని చూడు.

584. సమస్య తెలుసు శ్రీసాయి స్మరణయుక్తంగా - ఊదీ ధరిస్తుంటే 10 రోజులలోగా పని జరిగే అవకాశం ఉంది.

585. ఇద్దరు అనుభవజ్ఞుల తోడ్పాటుతో పనిజరిగి,కోరిన దానికన్నా ఎక్కువ లభిస్తుంది.

586. స్తంభించిన కార్యం సామాన్యులవలన పూర్తవుతుంది.

587. వ్యాధులూ బాధలువలన బ్రతుకు విసుగ్గావుంటుందేగాని-విరక్తి కలుగదు. శ్రీబాబాను ధ్యానిస్తుంటే ఇబ్బందులు తొలగుతాయి.

588. భూమి, లేక నేల సంబంధంగా లాభంవుంది.

589. శ్రద్ధ, సాబూరీలతో సాయిని సేవించు.

590. భక్తి, ప్రేమాకంటే - ఆచారవ్యవహారాలు గొప్పవికావు, అహం వద్దు.

591. మాయమనుషుల మాటలలో చిక్కుకోవద్దు సాయిస్మరణం వలననే సరైన దారి తెలుస్తుంది.

592. జూదంమానేయి స్నేహితుని జాబుకై ఎదురుచూడు రేపు సాయంత్రం వరకూ ఓర్పుతో,శ్రీసాయినే స్మరిస్తూవుండు,7గంటలకు అవసర నిర్ణయాలను తీసుకో.

593. 15రూ॥లు దానం చేయడంవలన చిత్రాలు జరుగుతాయి ప్రశ్నలు సమాధానపడతాయి.

594. కుటుంబానికి యజమానికి పొత్తులేదు నదీతీరానికో సాగరతీరానికో వెళ్లు.

595. ఖుషి తర్వాత - అక్కడ నీ అవసరం వున్నట్లుంది.

596. ఇతరులనుకూడా మాట్లాడనివ్వడం నేర్చుకో నువ్వు ఎంత మౌనంగా వుంటే అంత మంచిది.

597. నీకు నాకు(సాయికి)పుత్ర మాతృబంధం. ఆకలేసినప్పుడయినా, 'అమ్మా' అని పిలవకపోతే ఎలాగా? సాయినైనా పూజించు అమ్మనైన పూజించు.

598. ఒకగంట ప్రశాంతంగావుండి-అసలు ప్రశ్నేమిటో మళ్ళీ-మరో అంకెతో అడుగు.

599. ఆనందమైనా-సంతోషమైనా అత్యవసరంగా దానిని బైటకు గెంటేయి-మనసులో చోటిచ్చావో-పిశాచంలా పీక్కుతుంది.

600. నిజంగా రూపాయి అవసరమైతే రెండురూపాయలు లిస్తాను ఏది... అడుగు...

601. 'ఇంతేవుందని' ఈజేబునే చూపిస్తావేమిటి? ఆరెండో జేబుకూడా చూపించు ఎంతుందో తెలుస్తుంది.

602. నీడబ్బెక్కడికీపోదు ఇంటిలోనే కూర్చో - అదే వస్తుంది.

603. శిరిడివెళ్ళు. వేపచెట్టుక్రింద గురుపాదుకలున్నాయి గురు శుక్రవారాల సూర్యోదయాస్తమయ వేళలలో అక్కడ అగరువత్తులతోనో, సాంబ్రాణి తోనే ధూపం, వెయ్యి సర్వం సానుకూలమవుతుంది.

604. మనసు నిర్మలంగావుంటే ఏకష్టములేదు, కాని, అలా వుండనీయడం సాధ్యంకాదు సాయిధ్యానం చేస్తుండు.

605. శ్రీసాయిస్మరణంవలనే రహస్యాలు బైటపడతాయి.

606. శ్రీసాయి పేరున దానధర్మాలు చేస్తుండడంవలన జీవితాంతం శ్రేయస్సు కలుగుతుంది.

607. శ్రీసాయి పేరున క్షీరదానం చేస్తే చిక్కులు విడిపోతాయి పేరు వస్తుంది.

608. పూర్వకర్మఫలమే యీ యిబ్బందులు శ్రీసాయీ ధ్యానంలో లీనమయితే కష్టాలన్నీ కడతేరుతాయి.

609. శ్రీసాయిబా కోసమే అయితే పస్తులు పడుకోవద్దు తిను,తిరుగు, సుఖపడు,శ్రీసాయికి నీ ప్రేమాభిమానాలే ఆహారం నీ మనస్సే నివేదనం.

610. విశ్వాసముంచు(నిర్భయమైన)సహనం వహించు సర్వం సానుకూలపడుతుంది.

611. కృషినిబట్టే ఫలితం వుంటుంది ప్రభుత్వపు పని కావచ్చును, రోగులకు ఔషధాలు దానం చేయడం వలన అధిక లాభం కలుగుతుంది.

612. నీ కష్టం శ్రీసాయికి తెలుసు, శరణుకోరితే మిత్ర సహాయం కల్పించి దుఃఖం దూరం చేస్తారు.

613. శ్రీసాయికిమజ్జిగ నివేదించి దానిని దానం చేయడం వలన చాలా చమత్కారాలు జరుగుతాయి యిదే మంచి సమయం భక్తి విశ్వాసాలతో చేయి.

614. కర్మననుభవించక తప్పదు సుఖాన్ని అనుభవించినట్లే కష్టాన్ని భరించాలి, శ్రీసాయిని ఆరాధించి చూడు.

615. ఎవరిపనిని వాళ్ళు చేసుకోవడమే ఉత్తమం బంధుమిత్రులు పనికిరారు. బెంగమాని బాబాను సేవించు.

616. శ్రీసాయిని ధ్యానిస్తువుండు "మూడురోజులోనే పని జరిగిపోవా"లనే మొండితనం వదిలేస్తే మెల్లగా అన్నీ సర్దుకుంటాయి.

617. శ్రీబాబా ధ్యానం వలన మనశ్శాంతి వాతావరణశాంతి కలుగుతాయి. పొరుగూరునుండి మిత్రులువస్తారు.

618. ఇదంతా భగవంతుని లీలాకేళి, దిగులుమాని దైవారాధనం చేయి.

619. నీది యెక్కడికి పోదు ఎక్కడికి అక్కరలేదు మరినువ్వు గూడా ఇతరులదియేమీ కోరకుండావుంటావా?

620. నీ కోరిక తీర్చేందుకు ముగ్గురు వస్తారు.

621. నీ జ్యోతిష్కుడు నీకు చెప్పిన సమయానికి మాత్రం నీకేమీ ప్రమాదం లేదు.

622. శ్రీసాయిబాబా స్తోత్రాలను నియమయుక్తంగా పారాయణచేయి.

623. కాంతా కనకాలు రెండే చిత్తక్షోభకు కారణాలు కాదంటే-నీ ప్రశ్న సంఖ్య యిదికాదు నీ సమస్య నీలో నువ్వే సరిగ్గా ఊహించుకుని-అప్పుడింకొక సంఖ్య నెంచుకుని తద్వారా అడుగు.

624. అన్నీ తెలుసుకున్నట్లు నటించకూడదు, టక్కుటమారాలు తగ్గించి సాయీ ధ్యానం చేస్తూంటే-శ్రీసాయి కృప కలుగుతుంది.

625. ఫలానా అని ఋజువు చేసుకోవలసి రావచ్చును.మనోభీష్టాలు తీరుతాయి. చమత్కారయుతమైన సంగమంవలన ఆనందం కలుగుతుంది.

626. చిరకాలవాంఛ తీరాలంటే 5రూ॥ దానం చెయ్యి.

627. మొండితనం చాంచల్యం వదులుకుంటే స్నేహితుని సాయంవల్ల ఆదివారానికి పని జరుగుతుంది.

628. శీఘ్రకార్యాల నిమిత్తం కిచిడీ దానం చెయ్యి ఇతర భాషవ్యక్తివలన అశాంతి తొలగుతుంది.

629. ఆత్మీయుల వలన అశాంతి తొలగుతుంది.

630. సంతానం చింతలకితోడు-అపనిందలొచ్చి పడతాయి శ్రీసాయీ ధ్యానంలో లీనమయితే-కుదుట పడతాయి.

631. స్వల్పకారణానికే-జగడాలవుతాయి శ్రీసాయీ స్మరణం చేస్తూండడం వలన చైత్రశుద్ధ నవమి దాటాక - పనిభారం తొలగుతుంది.

632. నిత్యం శ్రీసాయినే ధ్యానిస్తుంటే ఆయన కృప వుంటుంది, పని జరిగాక ఏదో రూపంలో కలుస్తారు గుర్తించు.

633. శ్రీ సాయీ ధ్యానంతో దానంచెయ్యి లోభపడవద్దు. ఎంత చెయ్యగలవో అంత ఖర్చుచెయ్యి, ఆషాఢపౌర్ణమి లేదా శ్రావణి పౌర్ణమినాటికి పని అవుతుంది.

634. నియమ పూర్వకంగా సాయీ స్మరణంవల్ల అనేకమంది సహాయంతో పని అవుతుంది.

635. రంధ్రాన్వేషణమాని సాయీ ధ్యానం చెయ్యి.

636. దైవస్మరణంలో లీనమవడంవలన-పని జరుగుతుంది.

637. గురు, శుక్రవారాలలో సాయీ సేవ లాభప్రదం-క్రొత్త ఆస్తుల విషయంలో ఆనందం.

638. ఇంతకుముందు యియ్యనిదే ఇప్పుడెలా వస్తుంది.

639. దైవసంకల్పం లేనిదే ఎవరూ ఏమీ చెయ్యలేరు.

640. ఇష్టంలేనప్పుడు-కలిసినా కలవనట్లే.

641. వచ్చినా-పోయినా ఋణానుబంధమే-
642. మనసు నిర్మలం కానిదే మంచి జరగదు.
643. నూనెగాళ్ళ ప్రభావంతో వల్ల కాళ్ళుకూడా నాశనం అవుతాయి,శవాన్ని పాతరు -కాల్చరు-తింటారు సాయిని స్మరిస్తువుంటే ఆసంగతి నాయనే చూస్తారు.
644. మిగిలిందైనా జాగ్రత్త పెట్టుకో.
645. దేవుడు మనకేదికూడా దాచుకోడానికియీయలేదు.
646. సుష్టుగా తిను-మధ్యాహ్నానికి పారిపోతెల్సిందా?
647. వాళ్ళు అసత్యాన్ని-సత్యంగా చూపిస్తారు.
648. సాయిస్మరణయే సర్వ శ్రేయస్కరం.
649. 'నేపథ్యంలో వుండి ఆడిస్తున్నది సాయియే' అతన్ని నమ్మి నిత్యమూ-ధ్యానించుతూ వుండు.
650. సాయీ ధ్యానం చేస్తుంటే పరువు ప్రతిష్ఠలైనా మిగులుతాయి.
651. రామునిలో సాయినీ, సాయిలో రామునీ చూడగలిగితే ఆనందం కలుగుతుంది అపనిందలవే మాసిపోతాయి.
652. శ్రీసాయికి కోవా నివేదించు అనుగ్రహం ఖాయం.
653. గురువు యజమానులు వీరి-అనుగ్రహం కలుగుతుంది.
654. భయంలేదు ఉత్తరం వచ్చి ఆనందమవుతుంది.
655. శ్రీసాయి ఫోటో దర్శిస్తావు చాలాసాయం లభిస్తుంది.
656. శ్రీసాయి స్మరణం వలన సర్వం చక్కబడుతుంది.
657. మంచి మనుషులు కలుస్తారు మంచి జరుగుతుంది.
658. సందేహంమాని సాయిబాబాని దర్శిస్తే ఆరోగ్యం యిద్దరివల్ల అంతా అమరుతుంది.
659. దైవాన్ని ఆశ్రయిస్తే-అనుకున్నట్లు అవుతుంది.
660. మరికొన్నాళ్ళు ఓర్పు వహిస్తే-మరొకరి సాయంతో పని అవుతుంది.
661. అదృష్టం ఎదురు చూస్తోంది.
662. ప్రపంచంయొక్క ప్రహసనం నీ ప్రశ్నకు ఇది జవాబు కాదనుకుంటే నీ ప్రశ్నే తప్పు.

663. అందుకో-ధునిలో పడవేయి అంతే.
664. ఊదీని నిత్యం నీదగ్గరే వుంచుకో-ఎవరేం అడిగినా ఊదీ నిచ్చి పంపించు.
665. మళ్లీ నాట్లు-మళ్ళా పంట.
666. శ్రద్ధా-సాబూరీ వుంటే అన్నీ అమరుతాయి.
667. అన్నదానం చెయ్యి-కుక్కలకు జొన్నరొట్టెలను వెయ్యి.
668. శ్రీకృష్ణ దర్శనం - అర్చన చేయాలి.
669. శ్రీరామదర్శనం చెయ్యి-ధనలోభం వదులు.
670. వెళ్ళిపోతున్న వాళ్ళని వెనక్కి పిలుచుకో.
671. శ్రీసాయి లీలల గుర్తింపు వాంఛాపూర్తి.
672. సమాజానికి మేలయ్యేపని చేస్తావు, చేతికి గాయమయ్యే ప్రమాదముంది.
673. రోజు మూడుసార్లు ధ్యానాన్ని అభ్యసించు.
674. మంచికాలం, గ్రామాంతరవాసులు వస్తారు.
675. దీనులను ఆదుకుంటే పని అవుతుంది.
676. సాయి స్మరణతో మంచిచెడులు తేటబడతాయి.
677. ఇద్దరూ కలిసిచేస్తే పని అవుతుంది.
678. ఆపివేసిన అనుష్ఠానాలను ఆరంభించు. దానధర్మాలు చెయ్యి మేలవుతుంది.
679. అనవసర వాదాలూ ఆడంబరాలూ మానివేయడం మేలు.
680. నా కథలను శ్రద్ధగా చదివితే లాభిస్తాయి.
681. అనుభవజ్ఞుడైన యోగ్యుడి నిర్దేశం కావాలి.
682. కష్టలూ, కార్పాణ్యాలు మానితే కలతలవే తీరతాయి.
683. ఆహార విహారాలలో జాగ్రత్తగా వుండు.
684. దేవుడిచ్చిన దానితో తృప్తిపడకుండా-దెయ్యాలనాశ్రయిస్తే మిగిలేది దుఃఖమే.
685. నాలుగుపండ్లనూ నలుగురికి తేలికగా పంచడంమాని నీది ఎవ్వరికివ్వాలని-ఎందుకు చికాకు?
686. నీ ఆలోచనలతోబాటు నలుగుర్ని సంప్రదించడం మేలు.
687. ప్రశ్నిస్తే సరిపోదు సేవిస్తేనే సమాధానపడతావు.

688. సాయికి ద్రాక్ష నివేదించు. స్నేహితుడు శాంతిస్తాడు. తలచినది జరుగుతుంది.
689. పెద్దపండుగనాడు సాయికి అభిషేకం శ్రేయస్కరం.
690. శ్రీసాయీ ధ్యానం వలన సర్వం చక్కబడుతుంది.
691. శ్రీసాయికి పొగాకు పైపులోవాడేది నూనె, నాలుగువారాలు అర్పించు అన్నీ సర్దుకుంటాయి.
692. సాయీస్మరణం వలన ఆర్థిక సహాయమందుతుంది. పని ఒత్తిడి తేలికవుతుంది.
693. వెక్కిరించే వాళ్ళను లెక్కచేయవద్దు. శ్రీసాయిపేర్న 28రూ. దానం చేసి ఆయన లీలను చూడు.
694. అదృష్టం పడుతుంది. ఆనందం పుడుతుంది.
695. శ్రీసాయీ ఊదీని ధరిస్తుంటే-కుటుంబం కోలుకుంటుంది.
696. దైవాధీనం జగత్ సర్వం అనుకో.
697. అభిమానం వదిలితే అంతా మంచే.
698. పెద్దరికం నెత్తిన వేసుకుంటే దుఃఖం కలుగుతుంది. శ్రీసాయీ ధ్యానం వలన సాయంత్రానికి వాతావరణం మారుతుంది.
699. కపటం,పక్షపాతం వదలి శ్రీసాయీ ధ్యానం చేయడం వలన పని జరిగి, పేరువస్తుంది.
700. సాయిని నమ్మి సేవిస్తే-గ్రహాలూ, జాతకాలూ అన్నీ అనుకూలంగా మారిపోతాయి.
701. సాయిస్మరణలో ఆలోచించు చాలా దారులున్నాయి.
702. పోయినదానిని పొందుదామని వెళ్ళి పొందుతున్నానన్న భ్రమలో పూర్తిగా పోగొట్టుకుంటావు కోలుకునేసరికి ఏదీ మిగలదు, సాయి నాశ్రయించు. ఆయన నిన్ను నీకు దక్కించుకుంటాడు.
703. ఎంతచెబితే అంతకే ఒప్పుకో మెప్పించితే రెట్టింపు లబ్ధి.
704. ఈ ఫకీరు (సాయి) లీలలు తెలుసుకుని-రా.
705. లోకం స్మశానంకాదు, మోక్షానికి మొదటిపెట్టు.
706. అహం వదలి సాయిని ఆశ్రయించు.

707. మంచి సమయం మనసారా సాయిని ధ్యానించు.
708. రాత్రుళ్ళు ఊదీ తలగడ క్రింద వుంచుకో గురువారాలు బాబాకు పుష్పమాలలువేయి, చిరకాలపుచింతే చినికిపోతుంది.
709. చిన్నపిల్ల వలన పనవుతుంది ఆ పాపను సంతుష్టి పరుచు.
710. శబరివా, కుచేలుడివా, భీముడివా?
711. తంతి/శుభలేఖ/పుత్రజననం కార్యజయం.
712. సాయి ధ్యానంవల్ల వ్యాధి ఉపశమనం, వ్యాయామం చేస్తువుండు.
713. ఇద్దరన్నదమ్ములకు అన్నంపెట్టు.
714. భగవద్గీత 4, 12, 18 అధ్యాయాలు చదువు.
715. ఊదీ ధరించు-నిత్యం జేబులో వుంచుకో.
716. పెంకితనం మానితే మంచి పేరు వస్తుంది.
718. కష్టకాలం సాయిని ధ్యానిస్తే మేలవుతుంది.
719. లోటులేని జీవనోపాధి లభిస్తుంది.
720. బాగా ఆలోచించి మరీ అడుగు.
721. సాయిని స్మరించు భారం ఆయనే వహిస్తారు, కల వస్తుంది.
722. ధ్యానం చెయ్యి-పొరుగూరు మనిషివస్తాడు పనవుతుంది.
723. పద్దు సరిపడి ఆనందమవుతుంది.
724. శని, గణేశ, మారుతీ పూజలు వలన ఆరోగ్యం, ధన లాభం.
725. గొడవ మానుకో "డబ్బేలోకం" కాదని తెలుసుకో.
726. చిన్న విషయమే-పెద్ద అనుభవమవుతుంది.
727. ప్రయాణముంది పాత నిర్ణయంమాని మిత్రుడి సలహాలో నడిస్తె మర్నాడు 11 గంటలకు జరిగేది చూడు.
728. 2రూ.లు దానం చెయ్యి పని సాగుతుంది.
729. సాయి భక్తులు మంటలనుంచికూడా రక్షింపబడతారు.
730. సాయికి కృతజ్ఞుడవైతేనే-ఉద్యోగంలో సఫలత.
731. స్నేహితుని సలహావలన మనశ్శాంతి.
732. పై యేడాదికి పని అవుతుంది.

733. రెండు సంవత్సరాల క్రిందటి ఊహనిజం కాబోతుంది.
734. ఎవరు నవ్వినా లెక్కచేయకు అన్నదానం చెయ్యి సహాయార్థం ఇద్దరు మనుషులు త్వరితంగా వస్తున్నారు.
735. నీ తెలివిని మూలపెట్టి-సాయినాశ్రయిస్తే-లాభం.
736. సాయిమీద నీకు నమ్మకం లేదు నమ్మిచూడు.
737. కలలు నిజమవుతాయి కోరిక తీరుతుంది.
738. అన్నదానం చేస్తే మనోభీష్టం తీరుతుంది.
739. చిరకాల కార్యం సామాన్యవ్యక్తివల్ల అవుతుంది ప్రయాణంపడే సూచనలున్నాయి.
740. దైవాన్ని మరువకుంటే మనోవాంఛ నెరవేరుతుంది.
741. అన్నదానం చెయ్యి 3రోజులలో దుఃఖం తొలగుతుంది.
742. అందరికీ సమంగానే లభిస్తుంది.
743. శరీరానికి కొంచెం కష్టం కలిగిస్తె లాభమవుతుంది.
744. వీధి తలుపు తెరిచే వుంది - పెరటిదారి వద్దు.
745. అన్నదానం చెయ్యి.
746. సాయిపేరున 15రూ.లు దానం చెయ్యి పదింతలవుతుంది.
747. శిరిడి వెళ్ళి సాయిని దర్శించడమే మార్గం.
748. శివగణేశ పూజచెయ్యి ఉత్తరం వస్తుంది.
749. జగడం అవుతుంది ప్రశాంతతవల్ల చాలా లభిస్తుంది.
750. మూడు ముప్పావులా జేబులో వుంచుకో- తక్కిన దానిని వెంటనే దానం చేసేయ్ 44 రోజులలో పనివుతుంది.
751. రోగభయముంది సాయిధ్యానం మానకు.
752. పొరుగూరు మనిషివచ్చి మంచికబురు చెబుతాడు ఆదివారం నుండి బాగుంటుంది.
753. అయిదేళ్ళుగా "అదిగో-ఇదిగో" అంటున్న పని పూర్తవుతుంది, స్నేహబలం కావాలి.
754. శ్రీసాయికృపవల్లనే నీ శ్రమ ఫలిస్తుంది.

755. దైన్యం మాను ధైర్యంపూను, సాయిని సేవించు.
756. మరణం తప్పుతుంది. సాయిస్మరణం, అన్నదానం చేస్తూవుండు.
757. బంధువులొస్తారు, జవాబు దొరుకుతుంది.
758. శివుణ్ణి బిల్వదళాలతో పూజించు, శుభం భూయాత్.
759. సాయిధ్యానం చెయ్యి జగడాలజోలికి వెళ్ళకు.
760. ఇతరులకు చెడు చెయ్యకపోతే మేలవుతుంది.
761. దానం చేస్తే-త్వరలో పని పూర్తి అవుతుంది.
762. ఆనందకరమైన పని, తీరికఉండదు, సాయిని స్మరిస్తూంటే ఆరోగ్యం కలుగుతుంది.
763. సంగమం/ఉత్తరం/రామనవమికి ధనలాభం/కీర్తి.
764. చికాకుపడకు/మిత్రలోభం/సత్కారం/శుభకార్యం.
765. వస్తువులతో పనికాదు-సాయిని శరణుకోరు.
766. సాయిపేర్న పిలిచి-పొగాకు దానంచేయి చింతలుండవు.
767. అన్నదానం వలన పనిఅవుతుంది.
768. సాయిని స్మరించు జరగనిపనులు జరుగుతాయి.
769. సాయిపేరున కిచిడీ దానం చేయి పని అవుతుంది.
770. ఒకరినొకరు కలుస్తారు పని అవుతుంది.
771. ఎవరైనా బాకీ వుంటే దానం చేశాననుకో-మేలౌతుంది.
772. నలుగురితో కలసివుండు సత్యం తప్పకుంటే కుటుంబంలో సుఖిస్తావు.
773. రేప టెల్లుండ్లలో - దారి తెలుస్తుంది శుభం.
774. ఆగిన పనులవుతాయి నష్టద్రవ్య లాభం సాయీ స్మరణం మానకు.
775. సాయిస్మరణం వలన మిత్రసహాయం-కార్యలాభం.
776. వాదవివాదాల వల్ల నష్టపోతావు సాయిని స్మరించు
777. సందేహాలు మానితే సర్వం సానుకూలమవుతుంది.
778. 23రూ॥లు దానం చెయ్యి, పని అవుతుంది.
779. సాయినామం 1200 జపిస్తె-మనోవాంఛ తీరుతుంది.
780. దుర్మార్గం వదలితే-ఆరోగ్యం కలుగుతుంది.

781. సోమరితనం, నిరాశావదలి-అన్నదానం చేస్తే మేలు.
782. ఖర్చుకు జంకకు, శ్రీరామనవమికి అంతా లాభమే.
783. ఈ పని నీవల్లనే అవుతుంది, సాయిస్మరణం చెయ్యి.
784. ఇంట్లోని స్త్రీలమాటపై నడచుకో.
785. శ్రీబాబా పేరున-21రూ.లు దానం చెయ్యి.
786. అదృష్టవంతులు, ఒక మనిషి రాబోతున్నాడు.
787. దానం చేస్తేనే ఋణవిముక్తి, సాయిని స్మరించు.
788. సాయికి హల్వా నివేదించు.
789. విష్ణుసహస్రం జపించుతూవుంటే శీఘ్రమే పనవుతుంది.
790. తోచిన ధర్మమే చెయ్యి కలలో సంగతి తెలుస్తుంది.
791. సాయిధ్యానంవలన కుటుంబసౌఖ్యం, వాంఛా పూర్తి.
792. పని 6రోజులలో అవుతుంది రెండువారాలలో ఆనందం.
793. శ్రీసాయీ సత్సంగం జరుగుతుంది. శ్రీరామనవమికి పనిపూర్తి భూ పరిష్కారం మిత్రసహాయం, సత్కారం.
794. గురుపుష్యయోగంలో గొప్పకార్య మవుతుంది.
795. సాయిస్మరణవలన-మరచినవి గుర్తొస్తాయి శుభం.
796. ఇతరుల వస్తువులను వాడకు స్వంత వస్తువులను దానం చెయ్యి తల్లిగాని ఇల్లాలుగాని - చెప్పినట్లు విను.
797. ఇంట్లో సాయిని పూజించి - చమత్కారాన్ని చూడు.
798. శిరిడి వెళ్ళిరా, కష్టాలు కడతేరిపోతాయి.
799. సాయిఫోటోను పూజించు రెండురోజుల్లో వింతచూడు.
800. సాయిని ఆశ్రయిస్తే కోరిక తీరుతుంది.
801. పొరుగూరు మనిషితో పని-అనుకోనివి జరుగుతాయి.
802. నిర్దేశ లబ్ధి, దక్షిణం నుంచి ఉత్తరం అదృష్టం
803. 'సాయిరాం' అని జపిస్తూంటే చింత తీరుతుంది.
804. అన్నదానంవల్ల-సుఖ సంపత్ప్రాప్తి.

805. బాబాపేరుతో దానంచేస్తే చిరకాలవాంఛ తీరుతుంది.
806. ఇష్టదైవాన్ని ఆరాధించు.
807. పక్షపాతం వదులు, ఆ వస్తువు దొరుకుతుంది.
808. మనశ్చాంచల్యం ఆపు 2 నెలల సాయిస్మరణ చెయ్యి.
809. వాంఛాపూర్తికి రూపాయి దానంచెయ్యి 1 సం.లో మనస్సుకి నచ్చినదవుతుంది.
810. ఎంతోకొంతదానం చెయ్యి చాలా సహాయం కావాలి నీకు.
811. ఏ విషయమైనాసరే సాయిస్మరణ మానవద్దు.
812. నాలుగేళ్ళుగా అనుకుంటున్నది అవుతుంది శుభం.
813. దేవుని మ్రొక్కుమరచిపోయారు త్వరగా తీర్చండి.
814. ప్రస్తుతం బాగాలేదు, త్వరలోనే కలిసొస్తుంది.
815. గురువారం పని కానుంది.
816. ఆరోగ్యంకలిగి నెల్లాళ్ళలో దుఃఖాలు దూరమవుతాయి.
817. సాయిస్మరణచేయి నీ భాగం నువ్వందుకో.
818. తల్లిగారో శ్రీమతిగారో చెప్పినట్లు విను.
819. ఖర్చవుతుంది సాయిస్మరణతో-ఓపికపట్టు.
820. కల నిజమవుతుంది. భక్తిభావంతో వుండి రాత్రి 9గం.కి జరిగినదాన్ని బట్టి రేపు ప్రశ్నించు.
821. సాయినినమ్ము, దానంచెయ్యి పనవుతుంది.
822. కలలో పితృదేవతలు కనిపిస్తారు నీ ఇష్టం.
823. ఫలాపేక్ష లేకుండా పనిచేయి అంతా శుభం.
824. సాయిసేవలో లీనమైతే కష్టం భర్తీ అవుతుంది.
825. శత్రుభావం వదులు, సంకటం తొలగుతూంది.
826. సాయిని స్మరించు 3 నెలలో కష్టాలు ముగుస్తాయి.
827. రెండు మనసులు కలిస్తే-పెద్దపని అవుతుంది.
828. సాయిని స్మరించి ఊదీధరించు ఉదయానికి హుషార్
829. పని మొదలైన ప్రొద్దునుంచే 8 రోజులలో పూర్తి.

830. శిరిడి వెళ్ళిరా అదృష్టం చేరువవుతుంది బంధువులు వస్తారు పని అవుతుంది.
831. సాయినినమ్ము సంబంధంలేనివారు సాయం చేస్తారు.
832. సాయిస్మరణం+ఊదీధారణం=సంకటహరణం.
834. పనిపూర్తికి 4 రోజులు పడుతుంది. అమావాస్య దాటనీ.
835. అతితెలివికిపోక ఆంజనేయస్వామిని సేవించు.
836. పని అవుతుంది ఎవరితో ఎవరికి సంబంధమో చెప్పలేం.
837. సాయి దయవుంటే నీ అదృష్టములోలేనిది కూడా సిద్ధిస్తుంది.
838. స్వయంగా వెళ్ళి ఆ గొప్పపనిని పూర్తిచేయి.
839. ఏడుగురు కలిస్తే 10 రోజులలో పని అవుతుంది.
840. సాయిహారతి చదువు, మనిషి వస్తాడు.
841. అన్నదానంచేస్తే అన్ని పనులూ అవుతాయి సాయి స్వప్నంలో కనిపిస్తారు సారాయిని మానుకో.
842. ఆశ్చర్యంగా పని అవుతుంది పక్షపాతం వద్దు.
843. అన్నదానం చెయ్యి నానుతూవున్న పనులన్నీ ఆశ్చర్యంగా జరిగిపోతాయి.
844. ఆరోగ్యం - కోర్టు కచేరీలలో విజయం.
845. తప్పు-ఎవరిదైనా-కలిసి మెలసి వుంటే క్రొత్తలు లభిస్తాయి.
846. శిరిడీవెళ్ళు సాయిని దర్శించు.
847. స్వస్థతసిద్ధిస్తుంది.
848. అన్నదానం చెయ్యి స్నేహితులు చిత్రాలు చేస్తారు.
849. సాయి నీపనినొక అల్లునిచేత చేయించగలరు.
850. దానంచెయ్యి 18-20 గంటల్లో పని పూర్తవుతుంది.
851. ఇవ్వాళా-రేపా? అని దుఃఖించకు సాయిని స్మరించు గతానుభవం స్ఫురించి ముమ్ముందు లాభిస్తుంది.
852. వస్త్రదానం చెయ్యి శివకృపతో వాంఛాపూర్తి.
852. సాయిపేరున కలకండ దానం చెయ్యి ఇచ్ఛాపూర్తి.

853. ఇంటిపని అవుతుంది సుస్తీ వలన చిరాకు.
854. వెంటనే పనిలోనికివెళ్ళు అక్కడ నీ అవసరం వుంది. సాయిని శరణు వేడితే ఉదరవ్యాధి తగ్గుతుంది.
855. కష్టాలు తీరుతాయి, కలప్రకారం నడచుకో.
856. అవమానాన్ని సహించలేవు, సాయినిస్మరించుతూండు.
857. ఇతరులవల్ల నీకు తెలియకుండానే దుఃఖం దూరమవుతుంది.
858. తల్లిమాటవిను, తండ్రిగారు చెప్పిన విషయాలు కూడా మేలు చేస్తాయి.
859. పేదస్త్రీకి గోల్డుస్పాట్ రంగుచీర దానం చెయ్యి.
860. వారం దాటితే-కష్టకాలం దాటినట్టే.
861. కృష్ణాష్టమికి మెల్లగా పని కావచ్చును, సాయిని స్మరించు.
862. జరిగేపని ఆగిపోతుంది సాయినిస్మరించు చింతలుండవు.
863. అపవాదు పడతావు మెత్తగా మాట్లాడి అవతలవారి మనసును గెలవాలి సాయిని స్మరించుతూ వుండు.
864. స్నేహితుడి సలహాపాటిస్తే పని అవుతుంది.
865. ధనదాహం మాని, ధర్మకార్యాలు చెయ్యి.
866. అన్నదానం చెయ్యి కల నిజమవుతుంది అజ్ఞాత వ్యక్తులూ మిత్రులూ కూడా సాయం చేస్తారు.
868. సాయిని స్మరిస్తు-బుద్ధి నుపయోగిస్తే విజయం.
869. సాయిని ధ్యానించు పదిరోజులలో దుఃఖం దూరమవుతుంది.
870. పొరుగూరునుంచి మనిషి వచ్చి పని జరుపుతాడు.
871. చాలా అదృష్టవంతుడివి. నిత్యం సాయిని స్మరిస్తువుంటే నీ ఉన్నతికి లోకం తెల్లబోతుంది.
872. ఓపికపడితే-వ్యవహారం తారుమారవుతుంది. సాయికృపవల్ల మూడు లాభాలు పొందుతారు.
873. నీ ప్రశ్నకు జవాబు ఏ చిన్నపిల్లలైనా చెబుతారు.
874. ఇతరుల సహాయంతో పని అవుతుంది. శుభకార్యం జరగబోతుంది.

875. ఆరోగ్యం, దూరవ్యక్తి కలయిక, ఇచ్ఛాకార్యపూర్తి.
876. పెద్దపెద్ద ఊహలు వదలకుంటే నవ్వులపాలవుతావ్.
877. గతం లాభిస్తుంది నూతన కార్యరంభం 'కళాలాలసత' దీపావళికి లాభం.
878. ఎవరినీ తక్కువగా అంచనావేయవద్దు. నీపని అల్పుల వలనే అవుతుంది.
879. సాయిపేరున అన్నదానం చెయ్యి.
880. నల్లకుక్కకు అన్నంపెట్టు,శీఘ్రమే పని అవుతుంది క్రొత్తబట్టలు కుట్టించుకునేటప్పుడు ఆరోగ్యం కలుగుతుంది.
881. ఆగినపని సాగుతుంది సోదర సహాయం పుత్రలబ్ది సత్కారం.
882. వీళ్ళేకాకపోతే వాళ్ళు పీడిస్తారు కష్టకాలం-కాస్తంత ఓర్చుకోవాలి.
883. బుద్ధిః కర్మానుసారిణీ.
884. ఎవరినో ఒకరిని ఆశ్రయించాలనుకున్నప్పుడు సామాన్యుల నెందుకు? సాయినే ఆశ్రయిస్తే-చాలా మేలవుతుంది కదా!
885. నువ్వు ధైర్యంగావుండు వాళ్ళని కూడా వుండమని చెప్పు.
886. బంధాన్ని త్రెంచుకోకపోతే మరణమంతబాధ ప్రతిరోజూ కాకులకు వికిరాన్నం (నెయ్యిమాత్రమే కలిపినవట్టి అన్నాన్ని కోడిగ్రుడ్డులా ముద్ద చేసి) పెట్టుము.
887. అన్ని అమరివున్నాయిగదా నీకు! అనవసరపు గొడవలలో తలదూర్చి బాధపడడమెందుకు? ఇతరుల మీద నెపం పెట్టడమెందుకులే నీ బుద్ధి సరిగావుంచుకో.
888. అహంకారానికి అగ్రజన్ములుకదా మీరు! పశ్చాత్తాపపడి-సాయిని శరణుకోరు, తక్కిన విషయాలు శ్రీబాబాయే తెలియజేస్తారు.
889. మూడు, రెండుమూడుకు-మూడుమూడులు ఏమిటలా చూస్తావ్ పనికాని.
890. తమరికన్నా దొంగలెవరుంటారు.....ముల్లుకుముల్లు
891 ఎవరికెవరితో ఎలా వ్రాసిపెట్టివుంటే అలా జరుగుతుంది, పూసుకోవడం మానేసి పుణ్యకార్యాలలో లీనమై మౌనంగా వుండు తర్వాత చూడు.
892. కాలిబాటమీద కారుతోలతావా? రోజూ 1 గంటసేపు కళ్ళు మూసుకుని సాయీ ధ్యానంలో గడుపు.

893. వాతావరణం హుందాగావుంది, అలాగని వళ్లుమర్చిపోకుండా-రవ్వంత జాగ్రత్తగా నడిస్తే జయం తప్పదు.
894. ఆ స్థలంగాని, ఆ పొలంగాని, అసలు తత్సంబంధమైనదియే ఒక్కటి-ఎవరి సొంతమూకావు "దంచినమ్మకు బొక్కిందే దక్కుడు".
895. ఒక ప్రయోజనానికై వున్నదానిని మరొకప్రయోజనానికి మళ్లిస్తే-కూలీ పెరుగుతుంది శ్రీసాయిని తేనెతో అభిషేకించు.
896. నీ గురించి సాయికి తెలుసు మనస్ఫూర్తిగా ఒక్క నమస్కారం చేసి - పనిలో దిగు.
897. దంపతులేకమై ఒక టెంకాయను ముడుపుకట్టి శ్రీసాయీ పరంగా రోజూ పూజిస్తుంటే-ఎవరి లోపాలు వాళ్ళకే తెలుస్తాయి, వాటిని సరిదిద్దుకుంటే మీ కన్నా ఆదర్శదంపతు లెవరుంటారు?
898. సహనము సాయీస్మరణమూ వలన క్రమక్రమంగా చికాకులూ పరాకులూ తొలగి నిశ్చలత్వం కలుగుతుంది.
899. చూడకూడని స్థితిలో చూడలేదుగదా? మరెందుకు మధన? రోజూ ఉదయం, సాయంత్రం సాయికి అగరొత్తులు, కర్పూరహారతి యిచ్చి ఊదీ ధరిస్తూండు.
900. నువ్వు సాయి మనిషివి, నీ విషయాలన్నీ ఆయనే చూస్తున్నారు. కృతజ్ఞతలు చెప్పుకోవడం నీవంతు.
901. లోక సహజమైన విషయంపట్ల - నీకింత దుఃఖం పనికిరాదు.
902. నీ ఇష్టప్రకారమే చేసిచూడు సాయీ స్మరణం మాత్రం వదలకు సుమా.
903. కాలం మలుపు తిరుగుతుంది ఇప్పుడే జాగ్రత్తపడు.
904. అవతలయిద్దరూ గుద్దులాడుకుంటున్నారు. మధ్యలో నువ్వొకడివి కాస్త ఓపికపట్టు.
905. ఓటమికి బాధపడేవాళ్ళు మూర్ఖులేగాని బుద్ధిమంతులు కారు.
906. సాయి మాటలను చతురులుగా తీసుకునే గుణం పోయాక-మళ్ళారా.
907. ఆదుర్దా పడాల్సిన అవసరం లేదు.

908. నాక్రింద ఒక ఎలుక వుందని కనిపెడితేసరే! నేనెవర్నో కూడా కనిపెడితేనే మజా!
909. ఆ మనిషి పరిస్థితి బాగులేదు అవకాశమిచ్చి చూడు.
910. పాలకోవాలాంటి ఈ ప్రశ్నను నాకోసం ఎంతదూరం నుంచి తెచ్చావో, పాపం? కాని, నీ నివేదనలాగానే ఈ ఈ ఆవేదన కూడా ఏకాంతం.
911. వాళ్ళు నా నిమిత్తం యిచ్చింది, దోచుకుని-తాంబూలంతో మభ్యపెట్టకు నాది నాకు యిచ్చేస్తే నేనే నీకు కూలీ ఇస్తాను, ఉదారంగా-నువ్వు దోచుకున్నదాని కన్నా ఎక్కువగా
912. నాలుగైదు రోజులు ఊపిరాడని పని - అంతే.
913. పూర్వజన్మలో పుణ్యాత్ముడివే ఈ జన్మ సంగతితెల్సు.
914. శిరిడి వెళ్ళి సాయిని స్మరించు.
915. వద్దని వదులుకున్నదే మళ్ళీ కావాలన్నమాట, సరే! సాయిని స్మరించు.
916. ప్రతివారం నా ఫోటోకు పూలమాల వేస్తూండు.
918. ఇప్పుడేది సుఖం? అనికాదు రేపటికి ఏది సుఖం? అనుకుని నడు.
919. సాధువులపట్ల వినయమర్యాదలతో వుంటే మేలవుతుంది.
920. రాకపోదు. రాజకీయాలు తీవ్రంగా వున్నాయి.
921. శనికి తైలం, శివునికి తేనె అభిషేకించు.
922. అంకెను మార్చి మళ్ళా అడుగు.
923. అయినవాళ్ళె అడ్డుపడుతుంటారు.
924. ఇప్పటికప్పుడు కావాలంటే-శిరిడీ వెళ్ళి ఆరాధించు.
925. వదులుకుంటేనే-వదలకుండా వుంటుంది.
926. అడుగుతావేగాని - వినవు మరో ప్రయత్నం చెయ్యి.
927. సాయిని పరీక్షించాలనుకోకు సంకటంలో పడతావు.
928. సాయిభక్తుడివే, మరి ఇలాంటి సందేహం ఎందుకొచ్చింది.
929. శవాలకు అందాలపోటీయా? తమాషాగానే వుంటుంది.
930. దైవభక్తి లేదు దెయ్యంభయం ఎక్కువ ఆలోచించు.

931. శిరిడిలో అన్నదానం శ్రీఘ్రమే కన్యాదానం.
932. అవుతుందిలే ఆత్రుత మానేయి.
933. ఏవో జరుగుతుంటాయి ప్రాముఖ్యత లేకుండా.
934. అందరూ అయినవాళ్ళే - అదే కదా ప్రమాదం.
935. శుభం అలాగే కానీ.
936. కష్టాన్నీ ఎవ్వరికీ చెప్పుకోకు సాయీధ్యానం చేస్తుండు.
937. బొమ్మలాంతరు! కలిపేసి మళ్ళీ చెయ్యి.
938. కొబ్బరికాయలు 7 కొట్టి - ఆ నీళ్ళతో శ్రీ సాయిని అభిషేకించు ఆ చెక్కలను పంచదారతో నింపి శ్రీ బాబాకు నివేదించి అనంతరం ముక్కలుగా కోసుకుని అందరూ పంచుకుని తినండి.
939. ఇష్టదైవాన్ని ఇలవేల్పునీ పూజించు కష్టం తీరుతుంది.
940. ఓర్చుకుంటే ఓరుగల్లే పట్నమవుతుంది.
941. లోకాన్ని పట్టించుకోకు అద్దం చూసుకుంటూకూర్చో.
942. భాద్రపదంలో జ్యేష్ఠాతారనాడు, సాయికి అభిషేకం ఆరాధనా అన్నదానం చెయ్యి.
943. పిల్లలు జాగ్రత్త.
944. అది ఊహే అయితే అపోహ,తర్కంలోని తెలివితేటల్ని పనిలో చూపించు.
945. మంచి మేత సాయీ ధ్యానం చేస్తువుండి మరోసారిరా.
946. సాయిని నమ్ము రాబోయే కష్టంలో ఆదుకుంటాడు.
947. వచ్చే సంవత్సరం శుభం.
948. నిశ్చింతగా సాయీ ధ్యానం చేసుకుంటూవుండు.
949. నీదైవం నిన్ను దగాచేయడు-మరినువ్వో?
950. రైతు కష్టపెట్టుకున్నాడు సంప్రదించు
951. ప్రమాదం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి జాగ్రత్త.
952. భగవంతుడుండగా భక్తులకేమీ భయములేదు.
953. ముందర ఆడవాళ్ళే-మగవాళ్ళు వాళ్ళ వెనకాలనే.
954. పనినిలుస్తుంది గర్వం కుదురుతుంది ఆరోగ్యం లాభం.

శ్రీ సాయీ ఏకాదశ సూత్రాలు

శ్రీసాయి భక్తులు ప్రతీ ఒక్కరూ ఈ క్రింది ఇవ్వబడిన పదకొండు సూత్రాలయందు పరిపూర్ణమైన భక్తి విశ్వాసాలతో ఉండాలి.

1) శిరిడీ క్షేత్రంలో ప్రవేశించిన మరుక్షణమే సర్వదుఃఖాలు పరిహారమవుతాయి.

2) ఆర్తులు, నిరుపేదలు 'ద్వారకామాయి'లో ప్రవేశించి సుఖ సంపదల్ని పొందుతున్నారు.

3) ఈ భౌతిక దేహాన్ని చాలించిన తరువాత కూడా నేను సజీవుడై అప్రమత్తముగానే వుంటాను.

4) నాసమాధినుండే నేను భక్తుల్ని రక్షించుకుంటాను.

5) నాసమాధినుండే నామానవశరీరం మాట్లాడుతుంది.

6) నన్ను ఎవరైతే ఆశ్రయించి శరణు వేడుకొంటారో వారిని రక్షించడమే నా ప్రధమ కర్తవ్యము.

7) నాయందే మనసును లగ్నం చేసిన వారినే అనుగ్రహిస్తాను.

8) మీ సర్వభారాలనూ నాపైన మోపండి వాటిని నేను భరిస్తాను.

9) ఎవరైన నా సహాయాన్నిగాని, నా సలహానుగాని కోరిన మరుక్షణములోనే నేనువారికి తప్పకుండా అందిస్తాను.

10) నా భక్తుల ఇళ్ళలో "లేదు"అనేమాట వినపడదు.

11) నేను నా సమస్త కార్యాలను నా సమాధినుండే నిర్వహిస్తుంటాను.

